RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA

# మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA

మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

విలేకరులు కావలెను

తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం

వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న మన సాక్షి గొంతుక (RNI:TGTEL/25/A0237) తెలుగు దినపత్రిక మరియు మన సాక్షి గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాప్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.

Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ ఆంధ్రప్రదేశ్ సంపుటి: 01 సంచిక: 26 పేజీలు: 04 గురువారం 10 జులై 2025

# కేసీఆర్‌కు సీఎం రేవంత్ రెడ్డి సవాల్

## పబ్‌లు, క్లబ్‌లు కాదు.. అసెంబ్లీకి రండి:

## సీఎం రేవంత్ స్ట్రాంగ్ కౌంటర్



మన సాక్షి గొంతుక డెస్క్ కేసీఆర్ అసెంబ్లీకి రాలేకుంటే ఎర్రవెల్లి ఫామ్ హౌస్ లో చర్చిద్దాం అని సీఎం రేవంత్ అన్నారు. ఎర్రవెల్లి ఫామ్ హౌస్ లోనే మాక్ అసెంబ్లీ నిర్వహిద్దామని చెప్పారు. ఎర్రవెల్లి ఫామ్ హౌస్ కు మా మంత్రులను పంపిస్తా అని రేవంత్ అన్నారు. కేసీఆర్ రమ్మంటే చర్చలకు నేను కూడా వస్తాను అని రేవంత్ పేర్కొన్నారు. ఎప్పుడు చర్చ పెట్టుకుందామో తేదీ నిర్ణయించండి అని రేవంత్ అన్నారు. పబ్ లు, క్లబ్బుల్లో మాత్రం చర్చలు వద్దు అని వ్యాఖ్యానించారు. పబ్ లు, క్లబ్బుల కల్చర్ కు నేను పూర్తిగా వ్యతిరేకం అన్నారు సీఎం రేవంత్. దయచేసి నన్ను క్లబ్బులు, పబ్ లకు పిలవొద్దని బీఆర్ఎస్ నేతలకు విజ్ఞప్తి చేశారు సీఎం రేవంత్ రెడ్డి.చర్చకు సిద్ధమా అంటూ బీఆర్ఎస్ నేతలు చేసిన సవాళ్లపై సీఎం రేవంత్ రెడ్డి ఘాటుగా స్పందించారు. చర్చకు సిద్ధమే అని స్పష్టం చేశారు. అయితే, అసెంబ్లీకి పోదాం.. లేదంటే ఎర్రవెల్లిలో చర్చిద్దాం అని చెప్పారు. అంతేకాదు ఎర్రవెల్లి ఫామ్ హౌస్ లో మాక్ అసెంబ్లీ నిర్వహిద్దామన్నారు. ఎర్రవెల్లి ఫామ్ హౌస్ కు రావడానికి నేను కూడా సిద్ధమే అని రేవంత్ చెప్పారు. క్లబ్బుల్లో, పబ్బుల్లో కాకుండా చట్టసభల్లో చర్చ చేద్దామని పిలుపునిచ్చారు.

### ఒక్క ఇల్లు ఇచ్చినట్లు నిరూపించినా

## రాజకీయ సన్యాసం తీసుకుంటా



మన సాక్షి గొంతుక డెస్క్ బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్న పదేళ్ల కాలంలో ఒక్కటంటే ఒక్కటి డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఊట్కూర్ మండలంలో ఇచ్చినట్లు నిరూపిస్తే పూర్తిగా రాజకీయ సన్యాసం తీసుంటానని రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య, డైరీ డెవల్‌పమెంట్, యువజన, క్రీడల శాఖ మంత్రి డాక్టర్ వాకటి శ్రీహరి అన్నారు.

## గ్రూప్ రాజకీయాలు సాధారణం:



మన సాక్షి గొంతుక డెస్క్ గత 10 ఏండ్లు మంత్రులతో ప్రజలు మాట్లాడే అవకాశం లేదని కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకట స్వామి అన్నారు.జిల్లాకు రాజు ఎమ్మెల్యేనే ఉంటారు.. రాజుకు మంత్రుల సహాయం అవసరమైతే పని చేస్తాం' అని స్పష్టం చేశారు. ప్రతి పార్టీలో గొడవలు గ్రూప్ రాజకీయాలు సాధారణంగా ఉంటాయి.. ఏ పార్టీలో గొడవలు లేవో చెప్పాలని ప్రశ్నించారు.పార్టీలో పాత కొత్త కలుపుకొని పని చేయాలన్నారు.

## శభాష్ సిద్ధూ!

### బ్యాటరీ సైకిల్ సిద్ధూని అభినందించిన పవన్ కళ్యాణ్

మన సాక్షి గొంతుక డెస్క్ అతి తక్కువ ఖర్చుతో.. బ్యాటరీతో నడిచే సైకిల్ ను రూపొందించిన విజయనగరం జిల్లాకు చెందిన ఇంటర్మీడియెట్ విద్యార్థి రాజాపు సిద్ధూని జనసేన అధినేత, రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అభినందించారు. సిద్ధూ తయారు చేసిన వినూత్న ఆవిష్కరణను పరిశీలించారు. వినూత్న ఆలోచనతో సరికొత్త ఆవిష్కరణకు రూపం ఇచ్చిన సిద్ధూ గురించి సామాజిక మాధ్యమాల ద్వారా తెలుసుకుని అతన్ని మంగళగిరిలోని క్యాంపు కార్యాలయానికి పిలిపించుకున్నారు పవన్ కళ్యాణ్.సిద్ధూ రూపొందించిన గ్రాసరీ గురూ వాట్సప్ సర్వీస్ బ్రోచర్ చూసి ప్రత్యేకంగా అభినందించారు. అతని ఆలోచనలకు మరింత పదును పెట్టాలని ఆకాంక్షిస్తూ రూ.లక్ష ప్రోత్సాహకం అందించారు.



## జూబ్లీహిల్స్ వైపు.. దేశం చూపు

మన సాక్షి గొంతుక డెస్క్ రానున్న జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక మీద దేశం మొత్తం ఆసక్తిగా చూస్తోందని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. తెలంగాణ సమాజంతో పాటు దేశం మొత్తం జూబ్లీహిల్స్ వైపు చూస్తున్నదన్నారు. గత ఎన్నికలప్పుడు ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి నెరవేర్చని కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలు కోపంగా ఉన్నారని, ఈ ప్రభుత్వానికి బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారన్నారు.జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు చేసిన మోసాన్ని గుర్తు చేయాలన్నారు.



## కూలిన బ్రిడ్జి 9 మంది మృతి



మన సాక్షి గొంతుక డెస్క్ వడోదర జిల్లాలో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. ఓ బ్రిడ్జి కూలిపోవడంతో దానిపై ప్రయాణిస్తున్న కొన్ని వాహనాలు కింద ప్రవహిస్తున్న నదిలో పడిపోయాయి.అయితే బుధవారం ఉదయం బ్రిడ్జిలో కొంత భాగం నదిలో కూలిపోయింది. ఆ సమయంలో బ్రిడ్జిపై ప్రయాణిస్తున్న వాహనాలు సైతం అందులో పడిపోయాయి. అయితే ప్రమాదం జరిగిన సమయంలో బ్రిడ్జిపై రాకపోకలు ఎక్కువగా ఉన్నాయని చెబుతున్నారు.

## యాపిల్ చీఫ్ గా భారత సంతతి వ్యక్తి



మన సాక్షి గొంతుక డెస్క్ టెక్ దిగ్గజం యాపిల్ నాయకత్వ బాధ్యతల్లో కీలక మార్పులు చేసింది. భారతీయ మూలాలున్న వ్యక్తికి ముఖ్య బాధ్యతలు అప్పగించింది. చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ జెఫ్ విలియమ్స్ కంపెనీని వీడనుండటంతో.. సీఈవో టిమ్ కుక్ అదనపు భారం స్వీకరించనున్నారు.



## డిగ్రీ కళాశాల లో విద్యార్థుల సమస్య లు అడిగి తెలుసు కున్న..ఎం ఎల్ ఏ తూడిమేఘారెడ్డి

ఖిల్లా ఘనపూర్ మండల్. జులై 09 ( మన సాక్షి గొంతు క ):వనపర్తి మహిళా డిగ్రీ కళాశాల లో రూపాయలు 40 లక్షలతో చెప్పట్టె సెమినార్ హాల్ రహదారి తో పాటు పలు మౌలిక సదుపాయాలకు సంబందించిన పనులను సోమవారం వనపర్తి శాసన సభ్యుడు మేఘారెడ్డి ప్రారంభించారు.అనంతరం ఆయన విద్యార్థుల తో మాట్లాడి కళాశాల లోని సమస్య లను అడిగి తెలుసు కున్నారు.విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి తల్లి దండ్రులకు మంచి పేరు తీసుకు రావాలని సూచించారు కార్యక్రమం లో ఎన్ ఎస్ యూ ఐ జిల్లా నాయకులు శ్రీకాంత్,గంధం కుమారసంగ క్కర, అనిల్, నరేష్ రాజేష్ శరత్ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.




## ప్రభుత్వ స్కూళ్లకు గ్యాస్ కనెక్షన్లు

### రాష్ట్రంలోనే ప్రథమంగా జిల్లాలో అమలు

ముస్తాబాద్ మన సాక్షి గొంతుక ప్రతినిధి ముస్తాబాద్ మండలంలో నామాపూర్ బడిలో షురూగ్యాస్ స్టౌ పై మధ్యాహ్న భోజనం సిద్ధం చేయాలిసందీప్ కుమార్ ఝారాజన్న సిరిసిల్ల: జిల్లాలోని 458 ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం సిద్ధం చేసేందుకు గ్యాస్ కనెక్షన్లు మంజూరు చేస్తున్నట్లు కలెక్టర్ సందీప్ కుమార్ ఝా వెల్లడించారు.ముస్తాబాద్ మండలంలో నామాపూర్ స్కూల్ లో మధ్యా హ్న భోజనం సిద్ధం చేసే గ్యాస్ కనెక్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని ఉపాధ్యాయులు గ్యాస్ ఆఫీసర్ పాల్గొన్నారు కలెక్టర్ సహకారంతో విద్యార్థులకు కట్టెల పొయ్యిపై ఆహార పదార్థాలు సిద్ధం చేయవద్దని సూచించారు. దీంతో వాతావరణ కాలు ష్యం, ఇతర ఇబ్బందులు ఎదురవుతున్నా యని వివరించారు. జిల్లాలోని 458 ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమిక ఉన్నత, ఉన్నత పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం గ్యాస్ స్టౌ పై సిద్ధం చేయాలని ఆదేశిం చారు. ఈ మేరకు అన్ని ఏర్పాట్లు చేయాల ని సూచించారు. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా ప్రతి ప్రభుత్వ పాఠశాలలో మధ్యా హ్న భోజనం గ్యాస్ స్టౌలపై సిద్ధం చేయను న్నారు.

## ట్రిబుల్ ఐటీ ఫలితాల్లో సీటు సాధించిన బత్తుల ఆదిత్య వర్ధన్



ముస్తాబాద్ మన సాక్షి గొంతుక ప్రతినిధి ఆవునూరు గ్రామంలో మొన్నటి రోజున వెలువడిన ట్రిబుల్ ఐటీ ఫలితాల్లో సీటు సాధించిన బత్తుల ఆదిత్య వర్ధన్ గారికి మరియు పాక హారిక గార్లకు అభినందలు తెలిపి శాలువాతో సన్మానం చేసిన ఆవునూరు గ్రామ ప్రజలు ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి గుండం నరసయ్య మరియు కాంగ్రెస్ పార్టీ అవునురు గ్రామ అధ్యక్షులు బత్తుల నవీన్ గారు సీనియర్ నాయకులు వేణు రావు లక్ష్మారెడ్డి గారు పాక రామస్వామి తదితరులు పాల్గొన్నారు

## ఆర్ఎంపీపీ ఎంపీలపై ఫిర్యాదు చేసిన సిపిఐ నాయకులు



మన సాక్షి గొంతుక ప్రతినిధి: రామకృష్ణాపూర్, జూలై 09. రామకృష్ణపూర్ సిపిఐ పార్టీ ఆద్వర్యం లో తెలంగాణ మెడికల్ కౌన్సిల్ చైర్మన్ ఎగ్జెన శ్రీనివాస్ కి ఆర్.ఎం.పి, పీ.ఎం.పీ మెడికల్ షాప్ ల పై సిపిఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ పిర్యాదు చేశారు. ఆర్.ఎం.పి, పి.ఎం.పి లు మెడికల్ షాప్ లు నిబంధనలకువిరుద్ధంగా నిర్వహిస్తున్న వారి పై చర్యలు తీసుకోవాలని కోరారు. మెడికల్ కౌన్సిల్ చైర్మన్ ఎగ్జన శ్రీనివాస్ మాట్లాడుతూ.. నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్నట్లు మా దృష్టికి వచ్చినదని వారి పై కచ్చితంగా చర్యలు తీసుకుంటామని అన్నారు. ఆర్ఎంపి, పిఎంపీలు లు ఫస్ట్ ఎయిడ్ మాత్రమె చేయాలని ఇంజెక్షన్ మందులు ఇచ్చే అర్హత లేదని అన్నారు. ఆర్.ఎం.పి, పి.ఎం.పీలు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని అలా వ్యవహరించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మిట్టపెల్లి శ్రీనివాస్, జిల్లా సమితి సభ్యులు మిట్ట పెల్లి ఫౌల్, వనం సత్యనారాయణ, మామిడి గోపి, సీపీఐ నాయకులు గుమాస మల్లేష్, సిరికొండ రాయమల్లు తదితరులు పాల్గోన్నారు.



## బిఆర్ ఎస్ పార్టీ కార్యకర్తను పరామర్శించిన...మాజీ మంత్రి

ఖిల్లా ఘనపూర్ మండల్ జులై 09 ( మన సాక్షి గొంతుక ): ఖిల్లా ఘనపూర్ మండలం షాపూర్ ముందరి తండా కు చెందిన బి ఆర్ ఎస్ కార్యకర్త బద్య నాయక్ అనారో గ్య కారణంగా నిమ్స్ హాస్పటల్ లో చికిత్స పొందుతున్నారు విషయం తెలుసు కొని హాస్పటల్ కెళ్ళి ఆరోగ్యం గురించి అడిగి తెలుసు కున్న మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి మెరుగైన వైద్యం అందించాలని సూచించారు మాజీ మంత్రి వెంట మాజీ ఉపసర్పంచ్ సోమ్లా నాయక్ తదితరులు న్నారు..



## కొండాపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణంలో స్లాప్ వేయడం జరిగింది

ముస్తాబాద్ మన సాక్షి గొంతుతో ప్రతినిధి కొండాపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చినటువంటి ఇందిరమ్మ ఇంటి నిర్మాణంలో భాగంగా లబ్ధిదారులు గూడపు అనిత ఇంటి స్లాపు వేయడం జరుగుతుంది ఇదే కొండాపూర్ లో మొదటి స్లాబ్ కావడం విశేషంలి లబ్ధిదారులు గూడపు అనిత సీఎం రేవంత్ రెడ్డి కి, రాజన్న సిరిసిల్ల జిల్లా ఇన్చార్జ్ కేకే మహేందర్ అన్నకి, మండల అధ్యక్షులు ఎలా బాల్రెడ్డి అన్న కి కృతజ్ఞతలు తెలపడం జరిగింది

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
MANA SAKSHI GONTHUKA TELUGU PAPER

విలేకర్లు కావలెను

తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం

వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న మన సాక్షి గొంతుక (RNI:TGTEL/25/A0237) తెలుగు దినపత్రిక మరియు మన సాక్షి గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాప్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు ,మండలల వారీగా విలేకరులు కావలెను.



Cell:9948686969 ,96763 33440

## స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతా




స్టేషన్ ఘన్‌పూర్, జూలై 09, (మనసాక్షి గొంతుక) : స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని మాజీ ఉపముఖ్యమంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. మంగళవారం డివిజన్ కేంద్రంలో ఏర్పాటు చేసిన రక్త దాన శిబిరాన్ని వరంగల్ ఎంపి డాక్టర్ కడియం కావ్యతో కలిసి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ప్రారంభించారు. రక్తదానం చేసిన వారికి సర్టిఫికెట్లను అందజేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో కడియం



కావ్య మాట్లాడుతూ అన్ని దానాల్లో కెల్లా రక్తదానం గొప్పదని, రక్తదానం చేయడం అంటే ప్రాణదానం చేయటమే అని అన్నారు. ఆరోగ్యవంతులైన ప్రతి ఒక్కరు రక్తదానం చేయాలని కోరారు. కడియం శ్రీహరి జన్మదిన సందర్భంగా రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ రక్తదానం ప్రాణ దానంతో సమానమని ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారికీ రక్త దానం సంజీవనిలా ఉపయోగపడుతుందని అన్నారు. నాతల్లిదండ్రులు నాకు జన్మనిస్తే రాజకీయ జన్మనిచ్చింది మాత్రం స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గ ప్రజలేనని అన్నారు. ఆనాటి నుండి ఈనాటి వరకు వెనక్కి ఎన్ని అవమానాలు, ఆరోపణలు, విమర్శలు ఎదురైనా వెనక్కి తిరిగి చూడలేదని తెలిపారు. నాకున్న ఏకైక లక్ష్యం నియోజకవర్గ అభివృద్ధి మాత్రమేనని స్పష్టం చేశారు. గత 30ఏళ్లుగా నా వెంట ఉంటూ నాకు అండగా నిలిచిన నియోజకవర్గ ప్రజలకు పేరు పేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చిల్పూరుగుట్ట దేవస్థాన చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు, మార్కెట్ చైర్మన్ జూలుకుంట్ల లావణ్య శిరీష్ రెడ్డి, భూర్ల లతాశంకర్, ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన శ్రవణ్ కుమార్...



ఖిల్లా ఘనపూర్ మండల్ జులై 09 ( మన సాక్షి గొంతు క ):గోపాల్పేట్ మండల్ బుద్ధారం గ్రామానికి చెందిన పానుగంటి పెద్ద బుచ్చన్న అనారోగ్యం కారణంగా మరణించడం జరిగింది విషయం తెలుసుకున్న బి ఆర్ఎస్వి రాష్ట్ర నాయకుడు శ్రావణ్ కుమార్ వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించి మానవతా దృక్పథంతో 2000 రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది పరామర్శించిన వారిలో మహేందర్ మున్నూరు వెంకటేష్ బాలరాజు ప్రసాద్ తరుణ్ అశోక్ వంశి శివ కళ్యాణ్ నాగరాజు శివ తదితరులు ఉన్నారు

## కల్తీ కల్లు తాగి ముగ్గురు మృతి....

### ఘటన పై స్పందించిన మంత్రి జూపల్లి కృష్ణారావు..



మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ హైదరాబాద్ కూకట్ పల్లిలోని కల్లు డిపో నందు కల్తీ కల్లు తాగిన 40 మంది తీవ్ర అస్వస్థకు గురయ్యారు. బుధవారం కల్లు డిపోలో కల్తీకల్లు బాధితుల్లో ముగ్గురు మృతి చెందారు. గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఇద్దరు చనిపోయారు. ఒక వ్యక్తి ఇంట్లోనే చనిపోయారు. మృతుల్లో తులసి రామ్ 47 బుజ్జయ్య 55 నారాయణమ్మ 65 గా పోలీసులు గుర్తించారు. మృతులంతా కూకట్ పల్లి లోని హెచ్ఎంటి హిల్స్ సాయిచరణ్ కాలనీకి చెందిన వారిగా పోలీసులు గుర్తించారు. కల్లులో అతిగా మోతాదులో డైఫామ్ గుల్పారం కలపడం వల్లనే 40 మంది తీవ్ర అస్వస్థకు గురయ్యారు అని కూకట్ పల్లి పోలీసులు తెలిపారు. కాగా కల్తీ కల్లు ఘటన పై స్పందించిన మంత్రి జూపల్లి కృష్ణారావు గాంధీ ఆసుపత్రిలో క్షతగాత్రులను పరామర్శించారు. ఈ ఘటనకు సంబంధించి ఇద్దరిని ఎక్సైజ్ పోలీసులు అరెస్టు చేశారు. ఈ చర్యకు కారణమైన కల్లు కాంఫౌండ్ ను సీజ్ చేసినట్లు మంత్రి కృష్ణారావు తెలిపారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి మీడియాకు తెలిపారు.

# ముఖ్య మంత్రి సహాయనిధి చెక్కు పంపిణీ...



ఖిల్లా ఘనపూర్ మండల్ జులై 09(మన సాక్షి గొంతు క ):ముఖ్య మంత్రి సహాయ నిధి హాస్పటల్ ఖర్చు ల నిమిత్తం 1,75000వేల రూపాయలు కమల్లొద్దీన్ పూర్ గ్రామ నివాసి శ్రీకాంత్ కు వనపర్తి శాసన సభ్యుడు తూ డీ మెగా రెడ్డి సహకారం తో ఖిల్లా ఘనపూర్ మండల్. సింగల్ విండో డైరెక్టర్ సాయి చరణ్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ మాజీ మండలధ్యక్షుడు రామకృష్ణ రెడ్డి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్య కర్తలు ఇంటి దగ్గర వారి కుటుంబా నికి చెక్ అందజేయడం జరిగింది.

## పరామర్శించిన త్రిపురారం మాజీ మార్కెట్ చైర్మన్,మాజీ సర్పంచ్.



మన సాక్షి గొంతుక ప్రతినిధి లింగారెడ్డి నక్కల నాగార్జునసాగర్ నియోజకవర్గం త్రిపురారం మండలం కేంద్రంలోని త్రిపురారం వాస్తవ్యులు సామర్థపు నరసింహ అనారోగ్య వలన మృతి చెందడం జరిగింది వారి పార్థియ దేహానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ సర్పంచ్ అనుముల శ్రీనివాసరెడ్డి మాజీ మార్కెట్ చైర్మన్ కామార్ల జానయ మరియు కుమ్మరి విజయ్ భైర%శీ% నరసింహ కొల్లి లక్ష్మణ్ బైరం శీను బోయ రవి కమలాకర్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.




## మిగిలిన భూములకు సర్వే చేయాలని సబ్ కలెక్టర్ కు వినతి పత్రం

మన సాక్షి గొంతుక ప్రతినిధి లింగారెడ్డి నక్కల నాగార్జున సాగర్ నియోజకవర్గంతిరుమలగిరి సాగర్ న్యూస్ తిరుమలగిరి సాగర్ మండల పైలెట్ ప్రాజెక్ట్ లో మిగిలిన భూములు సర్వే చేయాలని యువజన కాంగ్రెస్ నాగార్జున సాగర్ నియోజకవర్గం నాయకులు మేరావత్ మునినాయక్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మేరావత్ మునినాయక్ మాట్లాడుతూ పైలెట్ ప్రాజెక్ట్ లో సర్వే చేసేటప్పుడు రైతులు వలస వెళ్లడం ద్వారా అందుబాటులో లేరని సబ్ కలెక్టర్ వివరించారు. దానికి సబ్ కలెక్టర్ సానుకూలంగా స్పందించి సర్వే చేపిస్తామని హామీ నిచ్చారు. ఈ కార్యక్రమంలో రైతులు పాండు నాయక్, నత్యా నాయక్, రంగా ప్రభ, దస్రు నాయక్, భీమా,బాలు,హనుమంతు, దత్తా, తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలకు సౌండ్ సిస్టంను బహూకరించిన కౌడ రాజేందర్




స్టేషన్ ఘన్‌పూర్, జూలై 09, (మనసాక్షి గొంతుక) : స్టేషన్ ఘన్‌పూర్ మండలంలోని తాటికొండ ఉన్నత పాఠశాలలో ఇటీవల పదవీ విరమణ చేసిన కౌడ రాజేందర్ ఇదే పాఠశాలకు విద్యార్థుల సౌకర్యార్థం నలభై వేల రూపాయల విలువైన సౌండ్ సిస్టంను బహూకరించారు. ఈ సందర్భంగా రాజేందర్ మాట్లాడుతూ తాటికొండ ఉన్నత పాఠశాలలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులుగా పనిచేయడం ఎంతో తృప్తిగా ఉందని తెలిపారు. విద్యార్థులు శ్రద్ధగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు. అందరూ పాఠశాలలో జరిగే ప్రతీ ఒక్క సమావేశంలో తమ భావ వ్యక్తీకరణకు ఈ పరికరాలను సద్వినియోగం చేసుకోవాలని సుచించారు. సౌండ్ సిస్టమ్ ను బహూకరించిన రాజేందర్ కు పాఠశాల ఉపాధ్యాయ బృందం కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు లింగమూర్తి, ఎఎపిసి ఛైర్ పర్సన్ బేతి మంజుల, ఉపాధ్యాయులు రుద్ర, రంజిత్ కుమార్, రుద్రమదేవి, రవీంద్ర, శ్రీనివాస్, శ్రీనివాస్, మురళి, అనసూయ, సలావుద్దీన్, కృపమ్మ, సోమేశ్వరి, వ్యాయామ ఉపాధ్యాయుడు గిరెడ్డి ప్రమోద్ రెడ్డి, జగదీష్, రవి, సువర్ణ తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక చట్టాలను పరిరక్షించాలి. సీపీఎం





మన సాక్షి గొంతుక ప్రతినిధి లింగారెడ్డి నక్కల నాగార్జున సాగర్ నియోజకవర్గం నిడమనూరు మండలం దేశంలో నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ రంగ సంస్థలను అంబానీ ఆదానికి కార్పొరేట్ సంస్థలకు కారు చౌక గా అప్పజెప్పి, కార్మికులతో వెట్టిచాకిరి చేయిస్తూ కనీస వేతనాలు అమలు చేయకుండా, దశాబ్దాల నుండి కార్మికులు పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దు చేయడానికి నిరసనగా దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె లో భాగంగా నిడమనూరు మండల కేంద్రంలో కార్మికుల తో కలిసి సమ్మె జయప్రదం చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొండేటి శ్రీను, మండల కార్యదర్శి కందుకూరి కోటేష్ లు మాట్లాడుతూ శతాబ్ద కాలంగా కార్మిక వర్గం అనేక త్యాగాలు పోరాటాలతో సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోర్టుగా తీసుకొచ్చి వాటిని అమలు చేసేందుకు బిజెపి ప్రభుత్వం నరేంద్ర మోడీ తీవ్రంగా ప్రయత్నం చేస్తుందని వారు అన్నారు. కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్లు అమలు అయితే కార్మిక సంఘాలు సంఘాలు ఏర్పాటు చేసుకునే అవకాశం లేకుండా, కార్మికుల సమస్యలు పరిష్కారానికి స్థానిక యజమానులతో చర్చలకు అవకాశం లేకుండా, ఉద్యోగ భద్రత,ఉపాధిని కూడా కోల్పోవాల్సి వస్తుందని వారు అన్నారు. దీని ద్వారా కార్మిక శాఖ కూడా బలహీనపడా అవకాశం ఉందన్నారు. ఇప్పటికే ప్రభుత్వ రంగ సంస్థలన్నింటినీ కార్పొరేట్లకు అప్పజెప్పిందని, కార్పొరేట్ శక్తుల అభిష్టం మేరకే కేంద్రంలోని బిజెపి మోడీ ప్రభుత్వం నడుస్తుందని వారన్నారు. దేశం లోని రైతులు పండించిన ధాన్యానికి గిట్టుబాటు ధర లేకుండా, మార్కెట్ వ్యవస్థను నిర్వీర్యం చేసే కుట్ర లు చేసిందని, గతంలో నాలుగు వ్యవసాయ నల్ల చట్టాలను దొడ్డి దారిన తీసుకొచ్చే ప్రయత్నం చేస్తే ఢిల్లీ ని రైతులు దిగ్బందనం చేసి విజయం సాధించారని వారన్నారు. మరొకసారి దొడ్డి దారిన తీసుకొచ్చే ప్రయత్నాలు చేస్తుందని రైతులు వాళ్ళ చుట్టాలను వ్యతిరేకించాలని అనుకోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు ,నాయకులు ,కుంచెం శేఖర్, ,తాపీ వర్కర్స్ యూనియన్ మండల కార్యదర్శి కోదండ చరణ్ రాజ్, మండల అధ్యక్షులు వింజమూరు శివ, హమాలి వర్కర్స్ యూనియన్ నాయకులు ముత్యాల కేశవులు, విష్ణు, ఆశ వర్కర్స్ యూనియన్ నాయకులు బారెడ్డి అనుషా నన్నెబోయిన మమత, ధనమ్మ, పోలే నయోమి, చింత రెడ్డి సైదమ్మ , డ్రైవర్స్ యూనియన్ నాయకులు గుత్తు శ్రీనివాస్ రెడ్డి, చంద్రయ్య, వాసు, యాదయ్య, గ్రామపంచాయతీ కార్మికులు చిత్రం శ్రీను,వెంకటమ్మ, రామలింగయ్య, వివో ఏలు కట్నం లలిత, చిలుముల జయమ్మ , సాంబమ్మ రాములు, మైసయ్య తదితరులు పాల్గొన్నారు.

## చిట్టి మల్ల గురువయ్య పార్థివ దేహానికి పూలమాలవేసి వారి కుటుంబాన్ని పరామర్శించిన మలిదశ ఉద్యమకారుడు వర్ర వెంకటరెడ్డి



మన సాక్షి గొంతుక ప్రతినిధి లింగారెడ్డి నక్కలా నాగార్జున సాగర్ నియోజకవర్గంహాలియా మున్సిపాలిటీ హాలియా స్థానిక 5 వ వార్డు గోడుమడక బజార్ వాస్తవ్యులు చిట్టి మల్ల శివ(శివ డయాగ్నిoంగ్ సెంటర్, టీ హౌస్ సాగర్ రోడ్డు) చిట్టి మల్ల నరేష్(రేడియం) తండ్రిగారుఐన చిట్టి మల్ల గురవయ్య (9-7-2025) తెల్లవారుజామున సుమారు 5:00 గంటలకు స్వర్గస్తులయ్యారని తెలియజేయడానికి చింతిస్తూ కీర్తిశేషులు చిట్టి మల్ల గురువయ్య పార్థివ దేహానికి పూలమాలవేసి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు వర్ర వెంకటరెడ్డి మరియు మాధవరం నరేందర్ రావు

## వృద్ధురాలని వృద్ధాశ్రమానికి తరలించిన శిశు సంక్షేమ శాఖ అధికారులు



మన సాక్షి గొంతుక ప్రతినిధి లింగారెడ్డి నక్కల నాగార్జునసాగర్ నియోజకవర్గహాలియా మునిసిపాలిటీ స్థానిక 11వ వార్డులో నివాసం ఉంటున్న వృద్ధురాలు దంతోజు లక్ష్మమ్మ ని నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటి ఆదేశాల మేరకు (9- 7- 2025)నల్లగొండ జిల్లా స్త్రీ సంక్షేమ శాఖ అధికారి కృష్ణవేణి ఆధ్వర్యంలో దేవరకొండ వృద్ధాశ్రమానికి తరలించడం జరిగింది ఈ కార్యక్రమంలో తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు వర్ర వెంకటరెడ్డి, జిల్లా శ్రీ సంక్షేమ శాఖ అధికారులు, స్థానిక అంగన్వాడీ టీచర్, స్థానిక పోలీస్ స్టేషన్ సిబ్బంది, అజయ్ కుమార్ మరియు స్థానిక వార్డు ప్రజలు పాల్గొనడం జరిగింది.

## ఘనంగా అఖిలభారత విద్యార్థి పరిషత్ 77వ ఆవిర్భావ దినోత్సవం..




మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక జులై 9 హైదరాబాద్ అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ 77వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా అమ్రాబాద్ మండల కేంద్రంలో జూనియర్ కాలేజీ మైదానంలో ఏబీవీపీ జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి అమ్రాబాద్ %సాదీపూ% బాగ్ ప్రముఖ నోముల అక్షిత్ గౌడ్ మాట్లాడుతూ దేశభక్తికి జాతీయ శక్తికి మారుపేరు జ్ఞానం శీలం ఏకత సిద్ధాంతంతో వివేకానందుని ఆశయాలతో విద్యకు అండగా విద్యార్థికి అండదండగా దేశ పునర్నిర్మాణమే తమ ఎజెండాగా నేటి విద్యార్థి రేపటి పౌరుడై వ్యక్తి నిర్మాణం ద్వారా జాతీయ పునర్నిర్మాణం అనే మహా యజ్ఞ కార్యాన్ని నిర్మిస్తున్న జాతీయవాద బావలతో సమాజానికి పరిచయం చేసిన మన అందరి మాతృ సంస్థ




దేశ వ్యాప్తంగా సర్వవ్యాపి సర్వస్పర్శగా విస్తరిస్తున్న ఏబీవీపీ సామాజిక రుగ్మతలను రూపుమాపి దేశ భవిష్యత్తులో కీలక పాత్ర పోషిస్తున్న విషయం అభినందనీయం అని యువకులంతా విద్యార్థిని విద్యార్థులు దేశ సేవలో సామాజిక లక్ష్యాల సాధనలో నిమగ్నం కావాలని వారు మాట్లాడడం జరిగింది ఈ కార్యక్రమంలో ఏబీవీపీ పూర్వ విద్యార్థులు గంగిశెట్టి నాగరాజు గోలి లింగం బొడ్డుపల్లి శ్రీనివాస్ నోముల పరమేష్ గౌడ్ జబ్బు కృష్ణ యాదవ్ నోముల రమేష్ గౌడ్ రాము యాదవ్ రాసమోల సాయి నోముల శంకర్ గౌడ్ ఎలిజాల శరత్ లోకేష్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

## దేశవ్యాప్తంగా విజయవంతమైన కార్మిక సంఘాల సమ్మె



షాద్ నగర్, జూలై 10 (మన సాక్షి గొంతుక):దేశ వ్యాప్తంగా కేంద్ర కార్మిక సంఘాల పిలుపుతో నిర్వహించిన సార్వత్రిక సమ్మె భాగంగా, శుక్రవారం రోజు రాజేంద్రనగర్‌లోని అరంఘర్ చౌరస్తాలో భారీ ర్యాలీ, నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై కార్మికుల జేబుల మీద దాడి చేస్తున్న నరేంద్ర మోదీ ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించారు.'కార్పొరేట్ కంపెనీల ప్రయోజనాలకోసం తీసుకువస్తున్న కార్మిక చట్టాల మార్పులకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా కార్మిక సంఘాలు ఏకతాటిపైకి వచ్చాయని అన్నారు. కనీస వేతనం రూ.26,000గా నిర్ణయించడం, 8 గంటల పనిదినం అమలు, కాంట్రాక్ట్/ఔట్సోర్సింగ్ ఉద్యోగుల రెగ్యులరైజేషన్, ఆశా/అంగన్వాడి వర్కర్లకు గుర్తింపు వంటి డిమాండ్ల సాధన కోసం ఈ సమ్మె నిర్వహించబడిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్టీయూ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు చెన్నయ్య, మండల అధ్యక్షులు జి. సాయిలు, ఏ. రాజు, శ్రీకాంత్, శానిటేషన్ ఫీల్డ్ అసిస్టెంట్లు శ్రీకాంత్, ఎల్లప్ప, వెంకటేష్, శేఖర్, విక్రం, అరుణ్, పెంటయ్య, నరసింహులు, నిరంజన్, మల్లారెడ్డి, కార్తీక్, శోభ, సునీత, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు. కార్మికులు పెద్ద సంఖ్యలో హాజరై తమ సంఘీభావాన్ని తెలిపారు.

# లేబర్ కోడ్‌లు రద్దు చేయాలి




శంషాబాద్, జూలై 10 (మన సాక్షి గొంతుక):కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని, మునుపటి 29 కార్మిక చట్టాలను పునరుద్ధరించాల్సిన అవసరం ఉందని ఏఐటీయూసీ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు డిమాండ్ చేశారు. బుధవారం నాడు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెల్లో భాగంగా శంషాబాద్ పట్టణంలో కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన భారీ ర్యాలీ అనంతరం బస్టాండ్ కూడలిలో రోడ్డుపై బైఠాయించి నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా పర్వతాలు మాట్లాడుతూ...మోడీ ప్రభుత్వం తీసుకొచ్చిన లేబర్ కోడ్‌లు కార్మిక హక్కులను కాలరాస్తున్నాయి. కార్మికులు నష్టపోతున్నారు. నిత్యవసర ధరలు పెరుగుతుంటే జీతాలు పడిపోతున్నాయి. ఈ పరిస్థితులు కార్మిక వర్గాన్ని అగాధంలోకి నెట్టుతున్నాయి. ప్రభుత్వం తక్షణమే ఈ నిర్ణయాలను వెనక్కి తీసుకోవాలి" అని డిమాండ్ చేశారు. భవన నిర్మాణ కార్మిక సంఘం రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు అన్నెపు ప్రభు మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల శ్రమ ఫలితంగా నగరాలు, గడులు నిండుతున్నాయి. కానీ వారి హక్కులను నిర్లక్ష్యం చేస్తున్న ప్రభుత్వం నైతికంగా వైఫల్యం చెందుతోంది. కనీస వసతులే లేని పరిస్థితిలో వారు పనిచేస్తున్నారు. కార్మికుల సంక్షేమం దిశగా నిర్ణయాలు తీసుకోవాలి," అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఆర్. యాదగిరి, మున్సిపల్ సంఘం జిల్లా అధ్యక్షుడు సక్రు నాయక్, సత్యనారాయణ, కాజా పాండు, షఫీ, భవన నిర్మాణ కార్మికులు, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగవంతం చేయాలి



స్టేషన్ ఘన్‌పూర్, జూలై 09, (మనసాక్షి గొంతుక) : లబ్ధిదారులు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అన్నారు. బుధవారం స్టేషన్ ఘన్‌పూర్ మండలంలోని చాగల్లు గ్రామంలో హౌసింగ్ పీడీ మాతృ సింగ్ తో కలిసి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల నిర్మాణాలకు సంబందించి ఇసుక, కంకర తదితర విషయాలలో అధిక ధరలతో ఇబ్బంది పెడితే తగిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఇంటి నిర్మాణాలకు సరిపోను ఇసుక స్టేషన్ ఘన్‌పూర్ డివిజన్ లోని కొత్తపల్లి, తాటికొండ రీచులలో సమృద్ధిగా ఉందని ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్నది అన్నారు. ఇసుక లోడింగ్, రవాణా ఖర్చులు మాత్రమే లబ్ధిదారుడు చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. ఈ విషయంలో వారి నుండి అధిక మొత్తం వసూలు చేసిన వారిపై చర్యలు తీసుకుంటామని అన్నారు. దశల వారీగా పూర్తి చేసుకున్న నిర్మాణాలకు ప్రతీ సోమవారం లబ్ధిదారుల ఖాతాలో నగదు జమ చేయడం జరుగుతుందన్నారు. ఇసుకను వేగవంతంగా లబ్ధిదారునికి అందించేందుకు కూపన్స్ విధానము అమలు పరుస్తున్నామని, మరింత వేగవంతం చేసేందుకు మొబైల్ ద్వారా కూడా కూపన్ లు ఇచ్చేవిధంగా వెసులుబాటు కల్పిస్తామని తెలిపారు. అనంతరం మున్సిపాలిటీ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ హౌసింగ్ పీడీ, తాసిల్దార్, ఎంపీడీవో అధికారులతో వివిధ అంశాల పైన కలెక్టర్ రివ్యూ చేసి పలు సూచనలు ఇచ్చారు. మున్సిపాలిటీలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు వేగవంతం అయ్యేలా సిబ్బందిని నియమించి ఎప్పటికప్పుడు ఇళ్ల నిర్మాణాలను పర్యవేక్షణ చేయించాలని అన్నారు. మున్సిపాలిటీకి ఆదాయం సమకూర్చే ట్రేడ్ లైసెన్స్, అడ్వర్ టైజ్మెంట్ హోర్డింగ్ రెంట్,ప్రాపర్టీ టాక్స్, హాస్పిటల్, రెస్టారెంట్, కమర్షియల్ రెంట్, వాటర్ టాక్స్ లక్ష్యానికి తగ్గట్టు వసూలు కావాలని ఇందుకోసం టీమ్స్ వేయాలని తెలిపారు. శానిటేషన్ కి మొట్ట మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పిడి హౌసింగ్, మున్సిపల్ కమీషనర్ రాధాకృష్ణ, తహసీల్దార్ వెంకటేశ్వర్లు, ఎంపీడీవో ఉమాదేవి, ఎఈ అఖిల తదితరులు పాల్గొన్నారు.

## పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసం కార్మికవర్గాన్ని బలిచ్చే

# 4 లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలి.



జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం 09 జులై మన సాక్షి గొంతుక కేంద్ర బిజెపి ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతిఘటించాలని, పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసం కార్మికవర్గాన్ని బలిచ్చేందుకు తీసుకొచ్చిన 4 లేబర్ కోడ్స్ రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ 2025 జూలై 9న జరగబోయే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జగిత్యాల జిల్లా లోని కార్మిక, ఉద్యోగవర్గం పాల్గొని జయప్రదం చెసిన కార్మికులు. ఈరోజు సమ్మె సందర్భంగా జగిత్యాల జిల్లా కేంద్రంలో కొత్త బస్టాండ్ వద్ద ఉన్న టౌన్ హాల్ నుండి తహసీల్దార్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కార్మిక సంఘాల నాయకులు ఏఐటియుసి ఎం.డి.ముఖ్రం,సూతరి రాములు, సీఐటీయూ పుప్పాల శ్రీకాంత్,ఇందూరి సులోచన, కోమటి చంద్రశేఖర్ సేమ్ టు యు చింతా భుమేశ్వర్, ఐ ఎన్ టి యు సి మెయిజ్ బాయ్, ఏఐసీసీ టి యు ఖాజా మెయినుద్దిన్, ఏఐఎఫ్ టి యు లక్ష్మీ మాట్లాడుతూ లేబర్ కోడ్స్ అమలుకు వ్యతిరేకంగా 2025 మే 20 దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు కార్మికవర్గం సన్నద్ధమవుతున్న సందర్భంలో పహల్గామ్లో ఉగ్రవాదుల దాడులు జరిగాయి. భారత్, పాకిస్తాన్ రెండు పొరుగు దేశాల మధ్య వైమానిక దాడులు వల్ల ఉద్రిక్తతలు పెరగడంతో మే 20న జరగాల్సిన సార్వత్రిక సమ్మెను 2025 జూలై 9కి వాయిదా వేయాల్సి వచ్చింది. కానీ బిజెపి నేతృత్వంలోని ఎన్డీఎ ప్రభుత్వం ఈ పరిస్థితుల్లో కూడా అత్యంత దారుణంగా లేబర్ కోడ్ల అమలును ముందుకు తీసుకెళ్ళింది. దేశమంతటా పూర్తిస్థాయిలో లేబర్ కోడ్లు అమల్లోకి రాకముందే జమ్మూ-కాశ్మీర్లో 420 యూనియన్ల రిజిస్ట్రేషన్లను ఆ రాష్ట్ర ప్రభుత్వం దుర్మార్గంగా రద్దు చేసింది. కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వం లేబర్ కోడ్లను అమలు చేస్తామని బాహాటంగా ప్రకటించి అమలుకు పూనుకున్నది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇటీవల మంత్రివర్గ సమావేశంలో 8 గంటల పని దినాన్ని 10 గంటల పని దినంగా మార్చింది. రాత్రి షిఫ్టులో మహిళలు పనిచెయ్యాలని నిర్ణయించింది. దేశంలో అనేక రాష్ట్రాల్లో 4 లేబర్ కోడ్ల సాకుతో కార్మిక సంఘాల రిజిస్ట్రేషన్ను కఠినతరం చేశారు. కార్మిక సంఘాలను రద్దు చేసేందుకు బరితెగిస్తున్నారు. కార్మిక శాఖను పూర్తిగా ఫెసిలిటేట్ (మధ్యవర్తిత్వ శాఖ) విభాగంగా మార్చడం, ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ పేరుతో కార్మిక హక్కులను నిర్వీర్యం చేయడం, కార్మిక చట్టాలను సరళతరం చేయడం, కార్మిక సంఘాలు లేని భారత దేశాన్ని పెట్టుబడిదారులు, కార్పొరేట్ శక్తులకు బహుమానంగా ఇవ్వడం కేంద్ర బిజెపి ప్రభుత్వం యొక్క ప్రధాన ఉద్దేశ్యం అని అన్నారు.కార్మికవర్గం సమరశీల పోరాటాల ద్వారా సాధించుకొన్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి, వాటి స్థానంలో 4 లేబర్ కోడ్లను ముందుకు తెచ్చింది. పారిశ్రామిక సంబంధాల కోడ్ ద్వారా ఫిక్స్ టర్మ్ ఎంప్లాయ్మెంట్ను చట్టబద్ధం చేసి రెగ్యులర్ ఉద్యోగుల ఉద్యోగ భద్రతకు ముప్పు తెచ్చింది. ఈ కోడ్ ట్రేడ్ యూనియన్లను ఉద్యోగుల, కార్మికుల సంఘటిత శక్తిని బలహీనపరుస్తున్నది. లేబర్ కోడ్ల ప్రకారం యాజమాన్యాలు సర్వీస్ కండీషన్స్ మార్చాలనుకుంటే ముందస్తు నోటీస్ ద్వారా తెలియజేయాల్సిన అవసరం లేదని భవిష్యత్తు లో జరిగే పోరాటాలకు కార్మికులకు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ సమ్మెకు మద్దతుగా సిపిఎంరాష్ట్ర కమిటీ సభ్యులు లెల్లల బాలకృష్ణ, సిపిఐ జగిత్యాల జిల్లా కార్యదర్శి వెన్న సూరెష్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు మల్యాల సూరెష్ మద్దతు తెలిపి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో సిఐటియు అంగన్వాడీ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు ఎం.రజిత, స్వప్న, మరియమ్మ,పులి మల్లేశం,వి.వెంకటచారి,బోర్ర శేఖర్,లత, సునీల్, మహ్మద్, ఏఐటీయూసీ జిల్లా నాయకులు సాయి ఇశ్వారి, హనుమంతు,భూమేశ్వర్,పద్మశారదా, తదితరులు పాల్గొన్నారు.

# వెలుగు నింపిన ఉచిత కంటి వైద్య శిబిరం





మన సాక్షి గొంతుక. జులై 10:కల్వకుర్తి పట్టణ కేంద్రంలోని సీకేఆర్ ఫంక్షన్ హాల్‌లో సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఐక్యత ఫౌండేషన్ నిర్వహిస్తున్న ఉచిత కంటి వైద్య శిబిరం ఐదవ రోజు విజయవంతంగా కొనసాగింది. ఇప్పటి వరకు మొత్తం నాలుగు వేల మందికిపైగా శిబిరాన్ని సందర్శించారు. ఐదవ రోజు ఒక్క రోజులోనే వెయ్యిమందికిపైగా ప్రజలు విచ్చేసి కంటి పరీక్షలు చేయించుకున్నారు. వారిలో ఏడువందల మందికి పరీక్షలు నిర్వహించగా, ముప్పై ఐదుగురు కంటి శుక్లం (కాటరాక్ట్) చికిత్సకు ఎంపికయ్యారు.ఇప్పటికే రెండవ రోజు నుండి 52 మందికి శస్త్రచికిత్సలు పూర్తయ్యాయి. నాలుగు రోజుల వ్యవధిలో వెయ్యి ఐదొందల మందికి ఉచిత కంటి అద్దాలు పంపిణీ చేశారు.సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ..”చూపు లేనివాడి బాధ చెప్పలేం. ఇప్పుడు కంటి పరీక్షలు, శస్త్రచికిత్సలు సామాన్య ప్రజలకు అందుబాటులో లేవు. అందుకే ప్రతి మండలంలో ఇలాంటి శిబిరాలు ఏర్పాటు చేస్తున్నాం. ఇప్పటివరకు రెండు వేల తొమ్మిది వందల మందికి పరీక్షలు జరిగాయి. ఇంకా రెండు రోజులు శిబిరం కొనసాగుతుంది. అందరూ ఉపయోగించుకోవాలి.వైద్యుడు డాక్టర్ అలెక్స్ పేర్కొన్నరు”ఈ మధ్యకాలంలో అన్ని వయసులవారికీ కంటి సమస్యలు పెరిగిపోతున్నాయి. చాలామందిలో శుక్లం ఉన్నా గుర్తించలేకపోతున్నారు. ఇలాంటి శిబిరాలు గ్రామీణ ప్రాంతాలకు అవసరం.”చూపు చికిత్స కోసం వచ్చినవారు అనుభవాలు:కేశవమ్మ ఇందిరానగర్:“నాలుగు సంవత్సరాలుగా కంటికి సరిగ్గా కనిపించడం లేదు. ఇక్కడ పరీక్షల్లో శుక్లం ఉందని చెప్పారు. ఉచితంగా శస్త్రచికిత్స చేస్తామని చెప్పారు. చాలా ఆనందంగా ఉంది.”నర్సయ్య %-% బండలగూడ“ఇలాంటి శిబిరాలు మాకు జరిగాయి అంటే నిజంగా దేవుడి దయ. ఇల్లు దగ్గరే పరీక్షలు, మందులు, గ్లాసులు అన్నీ ఉచితంగా ఇచ్చారు. పేదవాళ్లకు ఇది గొప్ప అవకాశమే.”కార్యక్రమంలో పాల్గొన్నవారు: రచ్చ శ్రీరాములు, నరేందర్, యూసుఫ్ బాబా, గణేష్, రఘు, శ్రీపతి, శేఖర్, రాఘవెంధర్, శ్రీను, నాగిళ్ల శివ, కళ్యాణ్ తదితరులు.

## ప్రారంభమైన స్టేట్ లెవెల్ గర్ల్స్

## జూనియర్ ఫుట్ బాల్ పోటీలు



మన సాక్షి గొంతుక ప్రతినిధి: రామకృష్ణాపూర్ జులై 09. గర్ల్స్ జూనియర్ స్టేట్ లెవెల్ ఫుట్ బాల్ పోటీలు రామకృష్ణాపూర్ పట్టణం ఠాగూర్ స్టేడియంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్ పోటీలను ప్రారంభించి మాట్లాడారు. నేటితరం విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని సూచించారు. అలాగే క్రీడలతో దేహ ధారుడ్యం పెంపొందుతుందని, అలాగే ప్రభుత్వ ఉద్యోగాలు సాధించడంలో క్రీడల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన వారికి ప్రత్యేక కోటా ఉంటుందని పేర్కొన్నారు. మూడు రోజుల పాటు జరిగే ఈ పోటీల్లో పలు జిల్లాల క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మందమర్రి సీఐ శశిధర్ రెడ్డి, జిల్లా ఫుట్ బాల అసోసియేషన్ జనరల్ సెక్రటరీ రఘునాథ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు పల్లె రాజు, నాయకులు సాగర్ రెడ్డి, పనాస రాజు, పిఈటి లు పాల్గొన్నారు.



## సాయి జీనియస్ హైస్కూల్లో

# బోనాల ఉత్సవాలు



మన సాక్షి గొంతుక ప్రతినిధి కోరుట్ల (జవ్వాజి గంగాధర్): కోరుట్ల పట్టణంలోని భీముని దుబ్బలో గల సాయి జీనియస్ ఉన్నత పాఠశాలలో బుధవారం ఆషాడ మాసంలో జరుపుకొనే బోనాల వేడుకలను పాఠశాల యాజమాన్యం, విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలిసి అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. పాఠశాలలో అమ్మవారికి బోనాల్లో నైవేద్యం వండి బోనాలను అలంకరించి ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు ఊరేగింపుగా వెళ్లి అమ్మవారికి బోనము సమర్పించి అందర్నీ చల్లగా చూడాలని అమ్మవారిని వేడుకున్నారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చౌకీ రమేష్ మాట్లాడుతూ తెలంగాణలో అనాదిగా వస్తున్న ఆచార వ్యవహారాల బోనాల ప్రత్యేకతను విద్యార్థులకు వివరించారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ చౌకి సుధా మాట్లాడుతూ అంతరించిపోతున్న మన సంస్కృతీ, సంప్రదాయాలను మరవకూడదని వాటిని కాపాడవలసిన బాధ్యత మనపై ఉన్నదని విద్యార్థులకు సూచించారు.ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి.ఈ బోనాల ఉత్సవాల్లో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు..

# విద్యార్థులు ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలి



స్టేషన్ ఘన్‌పూర్, జూలై 09, (మనసాక్షి గొంతుక) : విద్యార్థులు పాఠశాల స్థాయిలోనే తమ ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అన్నారు. బుధవారం ఇప్పగూడెం జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలను సందర్శించి 9,10 వ తరగతి విద్యార్థులతో ముచ్చటించారు. విద్యార్థులందరికీ యూనిఫామ్స్, నోట్ బుక్స్ వచ్చాయా, భోజనం బాగుంటుందా, చదువు ఎలా ఉంది అని తెలుసుకున్నారు. సబ్జెక్టులన్నీ అర్థమవుతున్నాయా, ఎవరెవరికి ఏ సబ్జెక్టులు కష్టంగా ఉన్నాయి,కెరియర్ లో ఎవరెవరు ఏమేం కావాలి అనుకుంటున్నారో ఒక్కొక్క విద్యార్థిని అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూవిద్యార్థులు కష్టంగా ఉన్న సబ్జెక్టుల మీద ఎక్కువ శ్రద్ధ పెట్టాలని అన్నారు. ఎక్కువ రీడింగ్, ప్రాక్టీస్ ఉండాలని విద్యార్థులకు ఎప్పటికప్పుడు స్లిప్ టెస్ట్ లు పెట్టాలని ఉపాధ్యాయులకు సూచించారు. అనంతరం వంటగదిని పరిశీలిస్తూ ఎప్పటికప్పుడు శుభ్రపరుస్తూ దోమలు, ఈగలు రాకుండా శానిటేషన్ పక్కగా ఉండాలని అన్నారు. బియ్యం, కూరగాయలను బాగా కడిగి, వంట తీరు పరిశుభ్రంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రఘు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
గురువారం 10 జులై 2025

# కనీస వేతన చట్టాన్ని అమలు చేయాలి



తిరుమలయపాలెం జూలై 9 20 25....హక్కులు సాధించుకోవాలంటే పోరాటాల తప్ప కార్మికులకు వేరే మార్గం లేదని, పోరాడితే పోయేదేమీ లేదు బానిస సంకెళ్లేనని సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్(%జుఖ%) జిల్లా నాయకులు షేక్ బషీరుద్దీన్ కార్మికులకు పిలుపునిచ్చారు.. దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా తిరుమలయపాలెం మండలంలో సమ్మెను విజయవంతం చేశారు. అనంతరం మండల కేంద్రంలో భారీ ర్యాలీని నిర్వహించారు. ఈ ర్యాలీ మండలంలోని ఎమ్మార్వో ఎండిఓ ఆఫీసులో మీదుగా సెంటర్ వరకు చేరుకున్న తర్వాత, ఖమ్మం బంగ్లా ప్రధాన రహదారిపై దాదాపు రెండు గంటలపాటు బెటాయించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి వశపొంగు వీరన్న అధ్యక్షతన జరిగిన సభలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న షేక్ బషీరుద్దీన్ మాట్లాడుతూ ఈ సార్వత్రిక సమ్మె దేశవ్యాప్తంగా విజయవంతమైనట్లు ఆయన తెలియజేశారు. అత్యంత ఉత్సాహభరితంగా కార్మికుల సమ్మెలో పాల్గొన్నారని, తమ హక్కుల కోసం పోరాటాలకు రావడానికి కార్మికుల సిద్ధమవుతున్నారని ఈ సమ్మె ద్వారా తెలుస్తుందని ఆయన అన్నారు. ఈ సమ్మె ముఖ్య డిమాండ్స్ నెరవేరేవరకు పోరాటాలు ఆగవని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. భవిష్యత్తులో ఇచ్చే పోరాటాల్లో కార్మికులు అందరూ పాల్గొని తమ హక్కుల సాధన కోసం కృషి చేయాలని ఆయన కార్మికులకు పిలుపునిచ్చారుఈ సార్వత్రిక సమ్మె కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా నాయకులు కమ్మ కోమటి నాగేశ్వరరావు, ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు తిమ్మిడి హనుమంతరావు, సిపిఐ ఎంఎల్ మండల కార్యదర్శి గొర్రెపాటి రమేష్, ఐద్వా జిల్లా నాయకురాలు సుగుణమ్మ, ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్షులు గాదే వరుణ్,పాల్గొని ఉపన్యాసం చేశారుఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు షేక్ బషీర్, ఎన్ రాము, అంగన్వాడీలు సారిక,శ్వేత, మధ్యాహ్న భోజనం పద్మ, ఉపేంద్ర,ఉప్పమ్మ, ఆశాలు మోటమర్రి నాగేంద్ర, లతా, సైదమ్మ, గ్రామ దీపికలు మెట్టు స్వరూప రాణి, రాంబాయి బిల్డింగ్ వర్కర్స్ పల్లి రమేష్, కోడి లింగయ్య, హమాలీలు అశోక్, లింగయ్య, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కొలిచలం స్వామి నెరసుల వెంకటేష్, రైతు సంఘం నాయకులు తుళ్లూరు నాగేశ్వరరావు, లింగస్వామి, నాయకులు పప్పుల ప్రసాద్ పప్పులు ఉపేందర్ తో పాటుగా మరో 400 మంది పాల్గొన్నారు..







# రామకృష్ణ కళాశాలలో గోరింటాకు సంబరాలు

మన సాక్షి గొంతుక కోరుట్ల ప్రతినిధి ( జవ్వాజి గంగాధర్): ఆషాడ మాసం సందర్భంగా కోరుట్ల పట్టణంలోని రామకృష్ణ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన గోరింటాకు సంబరాలు ఎంతగానో అలరించాయి.మన సాంప్రదాయం ప్రకారం ఆషాడమాసంలో గోరింటాకు పెట్టుకుంటే ఎలాంటి వ్యాధులకు గురి కాకుండా ఆరోగ్యంగా ఉండవచ్చని,వర్షాకాలం ప్రారంభంలో వచ్చే వ్యాధులను తట్టుకునే శక్తి ఉంటుందని కళాశాల కరస్పాండెంట్ యాద రామకృష్ణ అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ హరిప్రియ అంజయ్య గౌడ్, ప్రిన్సిపాల్ ప్రవీణ్ కుమార్, అధ్యాపక బృందం మరియు కళాశాల విద్యార్థినిలు పాల్గొన్నారు.



## అన్నపూర్ణ దేవి ఆలయానికి ప్రొసీడింగ్ పత్రాన్ని అందజేసిన ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్

మన సాక్షి గొంతుక కోరుట్ల ప్రతినిధి జులై 09 : కోరుట్ల పట్టణంలోని 28వ వార్డులో గల అన్నపూర్ణ దేవి ఆలయానికి బీఆర్ఎస్ రాజ్యసభ ఎంపీ కే.ఆర్ సురేష్ రెడ్డి ఎంపీ నిధులు ఒక లక్ష యాభై వేళ రూపాయల విలువగల ప్రొసీడింగ్ పత్రాన్ని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ బుధ వారం దేవాలయ కమిటీ సభ్యులకు అందజేశారు.ఇట్టి కార్యక్రమంలో వార్డు సభ్యులు, పార్టీ నాయకులు,కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

# అఖిల భారత సమ్మెలో పాల్గొన్న... నడికుడ శివ




మన సాక్షిగొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం అఖిల భారత సార్వత్రిక సమ్మె ను ఏఐటీయూసీ, ఐఎన్ టి యు సి, ఆధ్వర్యంలో మహేశ్వరం నియోజకవర్గ%శీ% కేంద్రం, మహేశ్వరం ఎలక్ట్రానిక్స్ పార్క్, ఐడియల్ మంకల్, ఫ్యాబ్ సిటీ, తుక్కుగూడ, హార్డ్వే పార్క్, ,లలో ప్రదర్శన, సభలు, బైక్ ర్యాలీలు నిర్వహించడం జరిగింది. ఈ సమ్మెను ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యులు పి. దేవేందర్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏఐటియుసి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బి.దత్తు నాయక్ హాజరై మాట్లాడుతూ కేంద్రంలో మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక వర్గం పైన రైతుల పైన దాడి చేయడం మొదలు పెట్టాడని కార్మికులు పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను రద్దుచేసి పెట్టుబడి దారి వర్గానికి కొమ్ముకాస్తూ వాటి స్థానంలో యజమానులకు అనుకూలంగా నాలుగు లేబర్ కోడ్ లుగా చేసి కార్మిక వర్గానికి తీరని అన్యాయాన్ని చేశాడని 44 రకాల చట్టాలను పునరుద్ధరించాలని తెలిపారు. అదేవిధంగా ప్రభుత్వ రంగ సంస్థలను అప్పనంగా ప్రైవేటు కార్పోరేట్లకు అప్పచెప్పుతున్నాడని తెలిపారు. కేంద్రంలో మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రోజు రోజుకు ప్రజల యొక్క కొనుగోలు శక్తి తగ్గిపోతుందని నిత్యవసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని అంతర్జాతీయ మార్కెట్లో క్రూడ్ ఆయిల్ ధరలు తగ్గుతుంటే దానికి భిన్నంగా భారతదేశంలో గ్యాస్ పెట్రోల్ డీజిల్ ధరలు పెరుగుతున్నాయని తెలిపారు అదేవిధంగా దేశంలో నిరుద్యోగం పెరిగిపోతుందని పేదరికం పెరిగిపోతుందని రైతుల ఆకలి చావులు ఆగటం లేదని మరి దేశం ఎలా వెలిగిపోతుందో మోడీ గారు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఐ ఎన్ టి యు సి నియోజకవర్గ అధ్యక్షులు నడికుడి శివ మాట్లాడుతూ..మహేశ్వరం నియోజకవర్గ ప్రాంతాలలో పరిశ్రమలలో పనిచేసిన కార్మికులకు కార్మికులకు కనీస వేతనం నెలకు 26వేల రూపాయలు ఇవ్వాలని , స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని మహిళా కార్మికులకు భద్రత కల్పించాలని రాత్రిపూట మహిళలకు విధులను చేయించకూడదని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు అదేవిధంగా స్కీం వర్కర్లను పర్మినెంట్ చేయాలని కాంట్రాక్టు వ్యవస్థను రద్దు చేయాలని భవన నిర్మాణ రంగ కార్పొరేషన్ను పునరుద్ధరించాలని కనీస వేతనాల చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలని కార్మికులకు ఎస్ఐ పిఎఫ్ ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యులు కే రాజు, ఐఎన్టియుసి నాయకులు శివ, ఏఐటియుసి నాయకులు ఎన్ యాదగిరి, పి దేవేంద్ర, బ్రహ్మాచారి, చంద్రశేఖర్, బిక్షపతి, తేజ, రామకృష్ణ, వెంకటేష్, నరసింహ యాదయ్య మోహన్ తదితరులు నాయకులు పాల్గొన్నారు.



## లాటరీ ద్వారా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కేటాయించిన రెవెన్యూ అధికారులు



మన సాక్షి గొంతుక ప్రతినిధి: రామకృష్ణాపూర్, జూలై 09.క్యాతన్ పల్లి మున్సిపాలిటీలో అర్హులైన లబ్ధిదారులకు లాటరీ పద్ధతిలో డబుల్ బెడ్రూం ఇండ్లను రెవెన్యూ అధికారులు బుధవారం కేటాయించారు. స్థానిక సింగరేణి ఆర్కేసిఓఏ క్లబ్ లో నిర్వహించిన సమావేశంలో లబ్ధిదారుల సమక్షంలో ఆర్డీవో శ్రీనివాసులు, తహసిల్దార్ సతీష్ కుమార్ ముందుగా వికలాంగులకు పదమూడు ఇండ్లను అలట్మెంట్ చేసిన అనంతరం ఇతరులకు అలట్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...మున్సిపాలిటీలో నిర్మించిన 286 ఇండ్లకు గాను 230 ఇండ్లను మంజూరు చేయడం జరిగిందని ఇప్పటికి అనర్హులుగా ఎవరైన ఉన్నట్లయితే తహసిల్దార్ కార్యాలయంలో ఫిర్యాదు చేయొచ్చున్నారు. ఎలాంటి అవకతవకలు లేకుండానే పారదర్శకంగా అందరి సమక్షంలోనే ఇండ్ల కేటాయింపు చేశామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు వారు శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ గద్దె రాజు, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

# పాఠశాలకు ఆర్వో మినరల్ వాటర్ ప్లాంట్ అందజేసిన పూర్వ విద్యార్థులు



మన సాక్షి గొంతుక ప్రతినిధి: రామకృష్ణాపూర్, జూలై 09. రామకృష్ణాపూర్ పట్టణంలోని జిల్లా పరిషత్ బాయ్స్ హై స్కూల్ 1990-91 పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు రూ .30 వేల విలువైన ఆర్వో మినరల్ వాటర్ ప్లాంట్ ను అందజేశారు. బుధవారం పాఠశాలలలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో భాగంగా క్యా తన్ పల్లి మున్సిపల్ కమిషనర్ గద్దె రాజు మందమర్రి మండల విద్యాధికారి దత్తు మూర్తి చేతుల మీదుగా ఆర్వో మినరల్ వాటర్ ప్లాంట్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్, మండల విద్యాధికారి మాట్లాడుతూ... పాఠశాల విద్యార్థులకు శుద్ధమైన తాగునీటిని అందించేందుకు 1990- 91 పదో తరగతి పూర్వ విద్యార్థులు ఆర్వో మినరల్ వాటర్ ప్లాంట్ ను అందజేయడం అభినందనీయమన్నారు. ఈ పూర్వ విద్యార్థులను ఆదర్శంగా తీసుకొని పాఠశాల చదివిన ఇతర విద్యార్థులు కూడా పాఠశాల అభివృద్ధికి తమ వంతు కృషి చేయాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల విద్యాభివృద్ధికి అన్ని సౌకర్యాలను కల్పిస్తుందని ఈ పాఠశాలలో చదివిన విద్యార్థులు ఎంతోమంది ఉన్నత స్థాయికి చేరుకున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎస్ .శ్రీనివాస్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ కోమల, పూర్వ విద్యార్థుల కమిటీ కన్వీనర్ లక్షెట్టి లక్ష్మణ్ మూర్తి, కో కన్వీనర్లు బావండ్ల పెల్లి శ్రీనివాస్, ఈదునూరి సారంగరావు, పి. రమాదేవి, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఐఎన్టియుసి జనరల్ సెక్రెటరీగా రెడ్డి గళ్ళ అజయ్



మన సాక్షిగొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం ఇంచార్జ్ కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో ... ఐఎన్టియుసి మహేశ్వరం నియోజకవర్గ జనరల్ సెక్రటరీ గా సర్ధార్ నగర్ గ్రామానికి చెందిన రెడ్డిగళ్ల అజయ్ ని నియమించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దేప భాస్కర్ రెడ్డి మహేశ్వరం కానిస్టెన్సి ఐఎన్టియుసి ప్రెసిడెంట్ నడికుడ శివ మరియు జెల్పల్లి మున్సిపల్ ఐఎన్టియుసి ప్రెసిడెంట్ చింతకింది నవీన్ గౌడ్, తుక్కుగూడ మున్సిపాలిటీ ఐఎన్టియుసి ప్రెసిడెంట్ దానిని హెరాల్డ్ రాజ్, ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ కప్పల రాజు తదితరులు పాల్గొన్నారు.

## కార్మికులకు వ్యతిరేకంగా తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలి..



మన సాక్షిగొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం అఖిల భారత సార్వత్రిక సమ్మె ను ఏఐటీయూసీ, ఐ ఎన్ టి యు సి, ఆధ్వర్యంలో మహేశ్వరం నియోజకవర్గ%శీ% కేంద్రం, మహేశ్వరం ఎలక్ట్రానిక్స్ పార్క్, ఐడియల్ మంకల్, ఫ్యాబ్ సిటీ, తుక్కుగూడ, హార్డ్వే పార్క్, ,లలో ప్రదర్శన, సభలు, బైక్ ర్యాలీలు నిర్వహించడం జరిగింది. ఈ సమ్మెను ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యులు పి. దేవేందర్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏఐటియుసి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బి.దత్తు నాయక్ హాజరై మాట్లాడుతూ కేంద్రంలో మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక వర్గం పైన రైతుల పైన దాడి చేయడం మొదలు పెట్టాడని కార్మికులు పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను రద్దుచేసి పెట్టుబడి దారి వర్గానికి కొమ్ముకాస్తూ వాటి స్థానంలో యజమానులకు అనుకూలంగా నాలుగు లేబర్ కోడ్ లుగా చేసి కార్మిక వర్గానికి తీరని అన్యాయాన్ని చేశాడని 44 రకాల చట్టాలను పునరుద్ధరించాలని తెలిపారు.



## హైదరాబాద్ లో దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె విజయవంతం...

మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక జులై 9 హైదరాబాద్ దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా అల్వాల్ లో ఏ ఐ టి యు సి ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఏఐటియుసి మున్సిపల్ కార్మికులు ఆందోళన చేపట్టి కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. రాష్ట్ర నాయకులు రవిచంద్రన్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలు వ్యతిరేకంగా సమ్మె చేపట్టినట్లు ఆయన తెలిపారు. ఈ తరహా ఉపాధి హామీ చట్టాన్ని అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ బంధు కారణంగా బ్యాంకింగ్ పోస్టల్ బొగ్గు గనులు రాష్ట్ర రవాణా వంటి సేవలు ప్రభావితం అయ్యాయి. అయితే బ్యాంకులు పూర్తిగా బంద్ లో పాల్గొనలేదు. రైలు సర్వీసులు అంతరాయం కలగలేదు. బ్యాంకింగ్ రైల్వే యూనియన్ ఈ విషయాలను అధికారికంగా ధ్రువీకరించలేదు. పాఠశాలలు కళాశాలలు ప్రైవేట్ కార్యాలయాలు సాధారణంగా పని చేశాయి. బస్సులు టాక్సీలు కమర్షియల్ వెహికల్స్ యాప్ ఆధారిత క్యాబ్ సేవలు తదితర ప్రజా రవాణా సేవలపై కొంత మేరా ప్రభావం పడింది. ఏది ఏమైనప్పటికీ భారత్ బంద్ ప్రశాంతంగా జరిగింది.




## ప్రభుత్వ పాఠశాలలో ఐడి కార్డ్స్ పంపిణీ

మన సాక్షిగొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలంలో.. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలికలు) లో. ఎమ్మార్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఐడెంటి కార్డ్స్ పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎమ్మార్ ఫౌండేషన్ చైర్మన్ మోటి రమేష్ జనరల్ సెక్రెటరీ చిందం ప్రశాంత్ కోశాధికారి కందడి శ్రీనివాస్. పాముల కృష్ణ. చిందం వినోద్ కందడి కుమార్ పట్నం సురేష్. ఎగ్గిడి జగదీశ్వర్. ఎగ్గిడి అనిల్. ఎడ్ల రవి మార్చ శ్రీనివాస్ మరియు పాటశాల జి హెచ్ ఎం కవిత శ్రీమతి మంజులత రెడ్డి శ్రీమతి లక్ష్మీ దేవి శ్రీమతి కాంచన జ్యోతి. గోపాల్ జి మొదలగువారు పాల్గొన్నారు



## సత్వర వ్యాధి నిర్ధారణే క్షయ వ్యాధి నివారణకు మార్గం

### మందమర్రి మండల ప్రాథమిక వైద్య అధికారి

మన సాక్షి గొంతుక ప్రతినిధి: రామకృష్ణాపూర్, జూలై 09. మందమర్రి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోనీ జెడ్పిహెచ్ఎస్ గర్ల్స్ హై స్కూల్, పాలచెట్టు సమీపంలో బుధవారం వైద్య శిబిరం నిర్వహించారు. మందమర్రి మెడికల్ ఆఫీసర్ డాక్టర్.రాపాక రమేష్ , హాజరైన రోగులు, ప్రజలతో మాట్లాడారు. ఆయన క్షయ వ్యాధి నివారణ కై అవగాహన కల్పిస్తూ రెండు వారాలకు పైగా దగ్గు లక్షణాలు ఉంటే క్షయ వ్యాధిగా అనుమానించాలన్నారు. ప్రతి ఆరోగ్య కేంద్రంలో వ్యాధి నిర్ధారణ తెమడ పరీక్షలు ఉచితంగా చేస్తున్నారని, క్షయ వ్యాధి నిర్ధారణ జరిగితే ఉచితంగా చికిత్స అందిస్తూ, చికిత్స పూర్తయ్యే వరకు ప్రతినెల 1000 చొప్పున పోషణ భత్యాన్ని ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. వ్యాధి నిరోధక శక్తి తక్కువ ఉన్నవారికి ఈ వ్యాధి తొందరగా వ్యాపిస్తుందని, అందుకు అన్ని రకాల పోషకాహారాలు దొరికే ఆహారాన్ని తీసుకోవడం ఉత్తమ మార్గం అన్నారు. సత్వరమే వ్యాధి నిర్ధారణ జరిగి చికిత్స ప్రారంభించి వ్యాధి వ్యాప్తిని అరికట్టవచ్చు అని తెలిపారు. తుంపర్ల ద్వారా ఒకరి నుంచి ఇంకొకరికి వ్యాప్తి చెందే ఈ వ్యాధి మద్యం సేవించే వారికి పొగాకు నమిలే వారికి సోకే ప్రమాదం ఎక్కువగా ఉంటుందని తెలిపారు. ఈ శిబిరంలో అవసరం ఉన్నవారికి అన్ని రకాల పరీక్షలు చేశారు. అలాగే ఎక్స్ రే అవసరం ఉన్నవారిని బెల్లంపల్లి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి 102 వాహనం ద్వారా తీసుకెళ్లి పరీక్షల నిమిత్తం తిరిగి మరల తీసుకొని రావడం జరుగుతుందన్నారు,ఈ శిబిరంలో బిపి,షుగర్, హెచ్ ఐ వి,హెపటైటిస్ బి,సి, టి.బి.పరీక్షలు నిర్వహించారు.ఈ శిబిరంలో డా. విష్ణుతేజ, ఎంఎల్ హెచ్పి సరిత , ఎన్ వి హెచ్ సి పి డిస్ట్రిక్ట్ ఇంచార్జీ మధుబాబు, ఐసీటీసీ కౌన్సిలర్ శ్రీలత,ఆర్బిఎస్కే సిబ్బంది,సూపర్వైజరు కళావతి , టిబి సూపర్వైజర్ ఎల్ . కుమార్, ఏ ఎన్ ఎం సుశీల,సంధ్యారాణి , హెచ్ ఏ లు మధు,శ్రీధర్ ఎస్టీవో, జి ఎన్ ఎమ్ కీరవాణి, ఓ ఆర్ డబ్ల్యు లక్ష్మి,ఓస్ నితిన్ , ఆశ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ హయాంలో కార్మికులకు గుర్తింపు లేకపోవడం విచారకరం



మన సాక్షిగొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్)రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం ఎదుట దేశవ్యాప్తంగా జరుగుతున్న సార్వత్రిక కార్మిక సమ్మెకు మద్దతుగా మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా కార్మికుల సమస్యలు అడిగి తెలుసుకున్న ఆమెతో మెప్మా సిబ్బంది మాట్లాడుతూ %-%"గత ప్రభుత్వంలో, ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో మా వేతనాల్లో కొంత మెరుగుదల ఉండేది. కానీ ప్రస్తుత ప్రభుత్వం హయాంలో మాకు ఎలాంటి గుర్తింపు లేదని మమ్మల్ని అన్ని రకాల పనులు చేయించుకుంటూ, ఎటువంటి అదనపు వేతనం ఇవ్వకుండా, గతంలో ఇచ్చిన వేతనాలు కూడా ఇవ్వకుండా కాలయాపన చేస్తోంది" అంటూ ఆవేదన వ్యక్తం చేశారు."మీ న్యాయమైన డిమాండ్లకు నేను పూర్తిగా మద్దతుగా నిలుస్తాను. రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో కార్మికుల సమస్యలను ప్రస్తావిస్తూ, ప్రభుత్వాన్ని తప్పకుండా ప్రశ్నిస్తాను. మీకు న్యాయం జరిగే వరకు మీ పక్షాన నిలబడి పోరాడతాను" అంటూ భరోసా కల్పించారు.ఈ సమ్మెలో మున్సిపల్ కార్మొరేషన్ సిబ్బంది, మెప్మా ఉద్యోగులు, ఆర్పీలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పెద్దపులి నాగారం గ్రామంలో.. విద్యార్థులకు పొంచి ఉన్న ముప్పు

### దయచేసి మమ్మల్ని కాపాడండి.. అంటున్న విద్యార్థులు



మన సాక్షి గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం పెద్దపులి నాగారం గ్రామంలో ఉన్నటువంటి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల స్కూల్ గోడ పక్కన ట్రాన్స్ఫారం ఉండడంతో.. అక్కడ ఉన్న చెట్లు చిన్నపాటి గాలి రావడం తో పెద్ద ఎత్తున మంటలు ఎగిసిపడుతున్న ఈ అంటూ విద్యార్థులు తెలియజేశారు అలాగే ఈ యొక్క ట్రాన్స్ఫారం స్కూల్ గోడ నుండి తరలించడం కోసం గత మూడు సంవత్సరాల క్రిందటనే పక్కన మార్చడం కోసం అన్ని ఏర్పాట్లు చేసినప్పటికీ అధికారులు ఇప్పటికీ పట్టించుకోకపోవడం వెంటనే స్పందించి ఈ యొక్క సమస్య నుండి విద్యార్థులకు విముక్తి కల్పించాలని విద్యార్థులు కోరుకుంటున్నారు మరియు విద్యార్థి విద్యార్థులు తల్లిదండ్రులు కూడా దీనిపై వెంటనే స్పందించాలని కోరారు.. ఈ విషయం పైన మహేశ్వరం ఏఈ చక్రపాణి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది పరిస్థితి డేంజర్ లో ఉంది పిల్లలు చదువుకుంటారు వర్షాకాలం చెట్లు ముట్టుకున్న కరెంట్ షాట్ తగిలే అవకాశం ఉంది అంటూ ఫోన్ కాల్ చేసి చెప్పినప్పటికీ. అభి చెట్లు మాత్రం ముందుగా కొట్టిస్తాను ట్రాన్స్ఫారం అధికారులతో మాట్లాడి వెంటనే తీయిస్తానని తెలియజేయడం జరిగింది మరియు గ్రామంలో ఉన్నటువంటి హనుమాన్ దేవాలయం దగ్గర ఒక వేప చెట్టు ఉండడం వలన అక్కడ ఉన్నటువంటి నాలుగు ఐదు ఇండ్లలో కరెంట్ షాట్ రావడం జరుగుతుంది ఈ విషయాన్ని కూడా ఏఈ చక్రపాణి కి తెలియజేయడం జరిగింది వర్షాకాలం కాబట్టే గాలులో వేస్తుంటాయి రాత్రి వేళల్లో కరెంటు సమస్యలు తలెత్తుతాయి ముఖ్యంగా స్కూల్లో పిల్లలు చదువుకునే టైంలో అక్కడ ఏదైతే మంటలో వస్తున్నాయో వెంటనే చెట్లను తీయించి అక్కడి నుంచి ట్రాన్స్ఫారం పక్కనే ఏర్పాటు చేసినటువంటి దానిపైన ఏర్పాటు చేయాలని గ్రామస్తులు అందరు కూడా విజ్ఞప్తి చేయడం జరుగుతుంది




## గ్రామీణ ప్రాంతాల అభివృద్దే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుంది

### -కోటి 89 లక్షల రూపాయల నిధులతో పనులు ప్రారంభం

## ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి



మన సాక్షి గొంతుక ప్రతినిధి యాచారం:గ్రామీణ ప్రాంతాల అభివృద్దే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. యాచారం మండల పరిధిలోని కొత్తపల్లి, తక్కలపల్లి, నంది వనపర్తి, నస్దిక్ సింగారం, అయ్యవారు గూడ, యాచారం లో కోటి 89 లక్షల రూపాయల నిధులతో పలు అభివృద్ధి పనులకు గ్రామాలలో శంకుస్థాపనలు, ప్రారంభించిన ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి . ఈ కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల అభివృద్దే లక్ష్యంగా యాచారం మండలంలో ప్రతి గ్రామంలో సిసి రోడ్లు, అండర్ డ్రైనేజీ, కమ్యూనిటీ హాల్స్, సంవత్సర కాలంలో ప్రతి గ్రామంలో అభివృద్ధి పనులు చేశామని అన్నారు. గడచిన 15 సంవత్సరాలు ఈ ప్రాంతం అస్తవ్యస్తంగా మారిందని, అవినీతికి ల్యాండ్ గ్రాఫింగ్ నిలయంగా మారిపోయిందని అన్నారు. అలాంటి అవినీతి నుండి ల్యాండ్ గ్రాఫర్స్, కబంధ హస్తాల నుండి ప్రజలు విముక్తి చెందారని ఆయన తెలిపారు. ఆ విముక్తి నేడు అభివృద్ధని, అభివృద్ధిని కొనసాగించడానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు పథకాలకు తోడుగా రైతు రుణమాఫీ, రాష్ట్రంలో 21 వేల కోట్లు రూపాయలు రైతు రుణమాఫీ చేసిందని అన్నారు. తొమ్మిది రోజుల్లో 9వేల కోట్లు రైతు భరోసా ఇచ్చిందని తెలిపారు. రైతులకు ఇయ్యంది ఎక్కడ అంటే వందలాది ఎకరాలకు పెద్ద ఆసాములకు రియల్ ఎస్టేట్ భూములకు ఇవ్వలేదని , మిగతా రైతులకు ఇచ్చామని , ఇంకెవరైనా రైతులు జాబితాలో మిస్సింగ్ అయితే వారికి కూడా ఇస్తామని చెప్పారు. త్వరలో కౌలు రైతులకు రైతు భరోసా ఇవ్వబోతున్నామని ఆయన స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పేదవారికి ఇండ్లు, పెన్షన్, రేషన్ కార్డు, 200 యూనిట్స్ ఫ్రీ కరెంటు, 500 రూపాయల గ్యాస్ సిలిండర్, రైతు రుణమాఫీ, రైతులకు, రైతాంగానికి కావలసిన వసతులు సౌకర్యాలు ఇవ్వడానికి ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. 8 లక్షల కోట్ల రూపాయలు అప్పు చేసి ప్రజలపై భారం మోపిందని అన్నారు. ప్రజల సంక్షేమ పథకాలు ఇచ్చి రేవంత్ రెడ్డి ప్రభుత్వం నడిపిస్తుందని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు ఒక్క సంవత్సరంలోనే ఒక నియోజకవర్గానికి 3వేల 500 ఇండ్లు ఇస్తున్నామని అన్నారు. గత ప్రభుత్వంలో 3 ఇండ్లు కూడా ఇవ్వలేదని ఆగ్రహం వ్యక్తంచేశారు. కాంగ్రెస్ పార్టీ పేద ప్రజల రైతుల రైతాంగాన్ని ఆదుకుంటుందని, గ్రామీణ ప్రాంతంలో రెక్కాడితే డొక్కాడని ప్రజలకు అండగా ఉంటుందని అన్నారు. యాచారం మండలంలో భూములు కోల్పోయిన రైతాంగాన్ని ఆదుకుంటానని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ వల్లనే ప్రజలు బాగుపడ్డారని, కాంగ్రెస్ పార్టీ ఇందిరమ్మ ఇండ్లు, పట్టా భూములు, పింఛన్లు పంపిణీ చేసిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు, బిఎన్ఆర్ ట్రస్ట్ చైర్మన్ బిలకంటి శేఖర్ రెడ్డి, నందివనపర్తి మాజీ సర్పంచ్ కంబాలపల్లి ఉదయశ్రీ రవీందర్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు నర్రె శ్రీశైలం, మూదేడ్ల వెంకటరెడ్డి, నెర్ర భాష, కొడవ గంటి శ్రీనివాసరెడ్డి, యాచారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మస్కు నరసింహ, కొత్తపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు రన్ని, తక్కలపల్లి మాజీ ఎంపీటీసీ గడల మల్లేష్ , కోరే జగదీశ్వర్, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
గురువారం 10 జులై 2025

# వైద్యం వికటించి వ్యక్తి మృతి...



మన సాక్షి గొంతుక /తొర్రూరు జూలై 9. తొర్రూర్ డివిజన్ కేంద్రంలో ఖమ్మం వరంగల్ జాతీయ రహదారి హాస్పిటల్, లో బుధవారం కొడకండ్ల మండలం కేంద్రం జనగామ జిల్లా కు చెందిన పొన్నం పాండురంగయ్య కనకయ్య అనే వ్యక్తి స్వల్పజరంతో కడుపునొప్పి రావడంతోఅడ్మిట్ ఐ వైద్యం చేయించుకోవడం జరిగింది. డాక్టర్ ఓవర్ డోస్ ఇంజక్షన్ 6 నుంచి 7 ఇంజక్షన్లు ఇవ్వడంతో వ్యక్తి ఆయాసానికి గురై మృతి చెందాడని మృతుడి భార్య బంధువులు ఆరోపిస్తున్నారు. గత కొంతకాలంగా తొర్రూర్ పట్టణ కేంద్రం లో ఉన్న ప్రైవేటు హాస్పిటల్ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతూ,చేపిస్తూ సామాన్యుల ప్రాణాలను గాలిలో కలపడం పరిపాటిగా మారిపోయింది. ఇంత జరుగుతున్న డిఎం హెచ్ ఓ ప్రవేట్ హాస్పిటల్ దాందాకు కొమ్ముకాస్తూ చేతివాటాలకి పరిమితమైపోయాడని స్థానికులు ఆరోపిస్తున్నారు. చరవాణి ద్వారా సంఘటన వివరాలు మహబూబాబాద్ డిఎం హెచ్ ఓ రవి రాథోడ్ కు సమాచారం అందించినప్పటికీ నిర్లక్ష్య ధోరణితో మాట్లాడడం పలు అనుమానాలకు తావిస్తుంది. కావున జిల్లా కలెక్టర్ ఈ అంశంపై విచారణ చేపట్టి హాస్పటల్ యజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేసి హాస్పిటల్ సీజ్ చేయాలని మృతుడి కుటుంబ సభ్యులు బంధువులు స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# ఘనంగా 77వ ఏబీవీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



మన సాక్షి గొంతుక ప్రతినిధి: రామకృష్ణాపూర్, జూలై 09. ఏబీవీపీ మంచిర్యాల శాఖ ఆధ్వర్యంలో 77వ ఏబీవీపీ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధి ఏబీవీపీ స్టేట్ వర్కింగ్ కమిటీ మెంబెర్, పూర్వ రాష్ట్ర కార్యదర్శి అంబాల కిరణ్ బుధవారం జెండా ఆవిష్కరించారు.అనంతరం మొక్కలు నాటారు. .తెలంగాణ ఉద్యమంలో కూడా నా రక్తం నా తెలంగాణ అనే పేరుతో 20వేల యూనిట్ల రక్తదానం చేసి ఉద్యమానికి ఊపిరి పోసిందని అలాగే తెలంగాణ రణభేరి పేరు మీద విద్యార్థులందర్నీ తెలంగాణ రాష్ట్రం కోసం ఏకం చేసిందని తెలిపారు. వివేకానందుని మాట ఏబీవీపీ బాట అని ఉద్దేశంతో విద్యార్థులని సత్రువర్తన దేశభక్తి వైపు మలుపుతున్న విద్యార్థి సంఘం ఏబీవీపీ అనిఅన్నారు. స్వామి వివేకానంద, అంబేద్కర్, భగత్ సింగ్ కలలుగన్న ఆశయాల కోసం ఏబీవీపీ పని చేస్తుందన్నారు. ఈ దేశం కోసం జాతీయత కోసం పోరాడిన భరతమాత బిడ్డలని ఏబీవీపీ ఎప్పుడు స్మరించుకొని వారి స్ఫూర్తితో విద్యార్థుల్లో దేశభక్తి జాతీయభావన నింపడానికి ఏబీవీపీ ఉన్నతంగా పనిచేస్తుందని అన్నారు. మరొకసారి విద్యార్థులందరికీ 77వ జాతీయ విద్యార్థి దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ ఎఫ్ డి స్టేట్ కో కన్వీనర్ మారం సందీప్,మంచిర్యాల జిల్లా కన్వీనర్ అనిల్, నగర ఉపాధ్యక్షుడు రోహిత్, నాయకులు అజయ్, వంశీ, సాయి తదితరులు పాల్గొన్నారు.



# ఏబీవీపి 77వ ఆవిర్భావ దినోత్సవం -జెండా పండుగ...

మన సాక్షి గొంతుక తొర్రూర్/ జూలై 9. తొర్రూరు పట్టణ కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో చదువులో ప్రతిభ చూపించిన విద్యార్థుల కోసం ఉత్తమ విద్యార్థి అభినందన సభను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏబీవీపీ ప్రాంత హాస్టల్స్ కన్వీనర్ వేల్పుల రాజ్ కుమార్ హాజరై మాట్లాడుతూ.. గత 77 ఏళ్లుగా జాతీయ పునర్నిర్మాణమే లక్ష్యంగా విద్యార్థులలో దేశభక్తిని నింపుతూ సామాజిక సేవలో ముందు ఉంచుతూ విద్యా విద్యార్థుల హక్కుల కోసం అనేక పోరాటాలు చేస్తుందని సమాజంలో ఎలాంటి విపత్తు లేదురైన ముందుండి సామాజిక సేవలో ఏబీవీపి నిమగ్నమవుతుందని కొంతమందితో మొదలైన ఏబీవీపీ నేటికీ అరవై లక్షల మంది సభ్యత్వం తోటి ప్రపంచంలోనే అతిపెద్ద విద్యార్థి సంఘం గా విరాజిల్లుతూ విద్యార్థుల యువకుల విశ్వసనీయతను పొందుతుందని స్వతంత్ర పోరాటం జాతీయ జెండా కోసం ప్రాణ త్యాగం చేసిన చరిత్ర ఏబీవీపీ కార్యకర్తలేదని అన్నారు, ఈ కార్యక్రమంలో ఏబీవీపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గంగాధారి సిద్దు, నాయకులు మనోజ్, సాయి, మహేష్, రవి, కార్తీక్ వైస్ ప్రిన్సిపాల్ మౌనిక, విద్యార్థినిలు, ఉపాధ్యాఇని లూ తదితరులు పాల్గొన్నారు.

# డిపో ముందున్న ఫ్లెక్సీలను చింపేసిన దుండగులను వెంటనే శిక్షించాలి



మన సాక్షి గొంతుక ప్రతినిధి ఇబ్రహీంపట్నం:ఇబ్రహీంపట్నం డిపో ముందు ఏర్పాటు చేసిన డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ ఫ్లెక్సీలను గుర్తుతెలియని దుర్మార్గులు చింపివేయడం బాధాకరమైన విషయం. ఈ విషయం పైన ఇబ్రహీంపట్నం సర్కిల్ ఇన్స్పెక్టర్ ను కలిసి ఫిర్యాదు చేశారు. సిఐ ఈ విషయంపై స్పందించి చించిన వారిపై చట్టరీత్యా చర్య తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మాజీ కౌన్సిలర్ ముత్యాల భాస్కర్, బిజెపి రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు బోస్ పల్లి ప్రతాప్, ఇబ్రహీంపట్నం డిపో ఎస్సీ ఎస్టీ వెల్ఫేర్ కమిటీ అధ్యక్షులు బి దర్శన్, సీనియర్ ఉద్యోగి మంద నరసింహ, రాష్ట్ర కమిటీ సభ్యులు గణేష్, సీనియర్ నాయకులు సిహెచ్ యాదయ్య, ఇ శేఖర్,అశోక్, సత్తయ్య, సలహాదారులు జంగయ్య , బి కిషన్,చెరుకు నరసింహ, సిహెచ్ పరమేష్, సత్తయ్య ,కృష్ణ, శ్రీహరి, కోశాధికారి శంకర్, నరేందర్, ఎస్ చందర్, తోట్ల బాలరాజు, జిల్లా జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# జాతి పునర్నిర్మాణానికి వెన్నెముక ఏబీవీపీ




మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ )ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఏబీవీపీ జనగామ జిల్లా కన్వీనర్ గుంటుపల్లి కార్తీక్ అధ్యక్షత వహించగా ఏబీపీపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పుల్ల కళ్యాణి ఏబీవీపీ జెండాను ఆవిష్కరించి అనంతరం మాట్లాడారు.బారతదేశంలో శీలమైన,ప్రభావశీలమైన విద్యార్థి ఉద్యమం జ్ఞానం,శీలం ఏకత అని అన్నారు.సంఘటనాత్మకమైన కార్యాచరణకు పునాది వేసిన స్వర్గీయ యశ్వంతరావు మరియ దత్తాజీ మరో సమైక్య ఆంధ్రప్రదేశ్ నుంచి మదీయ జనమంచి గౌరిశంకర్ గార్లను స్మరించు కోవాల్సిన రోజు అని అన్నారు.వ్యక్తి నిర్మాణం ద్వారా జాతీయ పునర్నిర్మాణం అన్నది ధ్యేయంగా నిరంతరం విద్యారంగంలో పనిచేస్తున్న ప్రపంచంలోనే అతిపెద్ద విద్యార్థి సంస్థ ఏబివిపి అన్నారు.1976లో ఎమర్జెన్సీ వ్యతిరేక ఉద్య మంలో జయప్రకాష్ నారాయణ్ నేతృత్వంలో ఏబివిపి క్రియాశీలక పాత్ర పోషించింది.1969 తెలంగాణ ఉద్యమంలోనూ ఏబీవీపీ క్రియాశీలక పాత్ర పోషించింది.19897 నెల్లూరు లొ జరిగిన రాష్ట్ర కార్యవర్గ సమావేశాలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని పరిపాలననేటి విద్యార్థి రేపటి పౌరుడు అనేవి గతం,నేటి విద్యార్థి నేటి పౌరుడే అనేది ప్రస్తుతం నేటి విద్యార్థులు సమకాలీన పరిస్థితులపై,సమాజంలోని అనేక విషయాలపై అవగాహనతో స్పందిస్తూ,పరిష్కారాలను చూపే విధంగా వారిని భాధ్యత గల పౌరులుగా తీర్చిదిద్దడమే అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ధ్యేయం అన్నారు.తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం అనేక విద్యార్థి ఉద్యమాలు నిర్వహించింది.నేటి విద్యార్థి రేపటి రేపటి పౌరులు అనేది గతం.నేటి విద్యార్థి నేటి పౌరుడే అనేవి ప్రస్తుతం నేటి విధ్యార్థుల సమకాలీన పరిస్థితులపై సమాజంలోని అనేక విషయాలపై అవగాహన తో స్పందిస్తూ పరిష్కాలను చూపే విధంగా వారిని బాధ్యత గల పౌరులుగా తీర్చడం కోసం అఖిల భారత విద్యార్థి పరిషత్ పని చేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏబీవీపీ రాష్ట్ర నాయకులు తోట హృతిక్ సాయి,ఏబీవీపీ నగర కార్యదర్శి దేశ గాని సాయి,గణేష్ నితీష్,రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక సంఘాల దేశవ్యాప్త సమ్మె జయప్రదం



మన సాక్షి గొంతుక ప్రతినిధి తుర్కయంజాల్:పెట్టుబడుదారుల ప్రయోజనాల కోసం కార్మిక వర్గాన్ని బలిచ్చే నాలుగు లేబర్ కోడ్స్ ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ జాతీయ, రాష్ట్ర కార్మిక సంఘాలు స్వతంత్ర ఫెడరేషన్లు, అసోసియేషన్ ల పిలుపుమేరకు బుధవారము దేశ వ్యాప్త సమ్మె సిఐటియు ఆధ్వర్యంలో తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలో , అంబేద్కర్ చౌరస్తా నుండి వందలాది మంది కార్మికులతో నాగార్జునసాగర్ రహదారిపై పెద్ద ఎత్తున ప్రదర్శన నిర్వహించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ సాగర్ రహదారిపై అర్ధగంట పాటు రాస్తారోకో నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ చౌరస్తాలో సీఐటీయూ మున్సిపల్ నాయకులు యం సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన సభలో పాల్గొన్న సిపిఎం రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు డి కిషన్ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం దేశ ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు మర్చి సంపన్న వర్గాల ప్రయోజనాలకు ఊడిగం చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు ముఖ్యంగా కార్మికులు పోరాడి సాధించుకున్న చట్టాలను నిర్వీర్యం చేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్లను తీసుకొని వచ్చి వాటిని అమలు చేసేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారని అన్నారు. లేబర్ కోడ్ లు గనుక అమలు అయితే దేశంలోని కార్మిక వర్గాన్ని పెట్టుబడిదారులకు కార్పొరేట్ శక్తులకు కట్టు బానిసలుగా మార్చడమేననీ అన్నారు. దేశంలో రాష్ట్రంలో సుదీర్ఘకాలంగా వివిధ రంగాల కార్మికులు కనీస వేతనాలు రూ. 26వేలు నిర్ణయించి ఉద్యోగ భద్రత కల్పించాలని అమలు పెద్ద ఎత్తున పోరాడుతుంటే మరోవైపున బిజెపి ప్రభుత్వం మాత్రం కార్మికుల పని గంటల మీద కనీస వేతనాల చట్టం మీద ఇతర చట్టబద్ధమైన సౌకర్యాల మీద తీవ్రమైన దాడి చేస్తూ పరిశ్రమల యాజమాన్యాలకు అనుకూలమైన విధానాలను తీసుకురావడం విడ్డూరమని అన్నారు. ప్రతి ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన కేంద్ర ప్రభుత్వం గడిచిన 11 సంవత్సరాలలో ఎక్కడ ఉద్యోగాలు ఇచ్చింది లేదన్నారు. లేబర్ కోడ్ ల అమలులో భాగంగా రాష్ట్రంలోని రేవంత్ రెడ్డి ప్రభుత్వం 8 గంటల నుండి 12 గంటలు పని చేసేందుకు యాజమాన్యాలకు ఉపయోగపడే పద్ధతుల్లో ఇటీవల జీవో నెంబర్ 282 ను తీసుకురావడం అత్యంత హేయమైన చర్య అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మున్సిపల్ నాయకులు జె ఆశీర్వాదం, ఐ భాస్కర్ ,కే శారద ,బి శంకరయ్య ,పి శ్రీనివాసులు, మాధవరెడ్డి ,సత్యం ,జాఫర్ భాయ్, సాయి ,మున్సిపల్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు మేతరి దాసు, శీలం నగేష్ లతోపాటు వివిధ రంగాల కార్మికులు పాల్గొన్నారు.




# కేంద్ర బిజెపి ప్రభుత్వ ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతిఘటిస్తూ దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె

మన సాక్షి గొంతుక ప్రతినిధి యాచారం: కేంద్ర బిజెపి ప్రభుత్వ ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలకు ప్రతిఘటిస్తూ యాచారం మండల కేంద్రంలోగ్రామపంచాయతీ కార్యాలయం ముందు నుండి సాగర్ రహదారి పై దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె భారీ ప్రదర్శన, సిఐటియు మండల కన్వీనర్ ఎస్ చందు నాయక్ అధ్యక్షతన నిరసన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బి మధుసూదన్ రెడ్డి హాజరై మాట్లాడుతూ.. కావున 4 లేబర్ కోడ్స్ ను వెంటనే రద్దు చేయాలని, దేశవ్యాప్తంగా సమ్మె యాచారం లోవిజయవంతంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఆలంపల్లి నరసింహ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పి అంజయ్య, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి పి బ్రహ్మయ్య, సిఐటియు మండల కన్వీనర్ ఎస్ చందు నాయక్, డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు ఆలంపల్లి జంగయ్య,కెవిపిఎస్ మండల కార్యదర్శి నానక్ నగర్ మాజీ సర్పంచ్ డి పెద్దయ్య, వృత్తిదారుల సంఘం జిల్లా నాయకులు పీరాటి వెంకటయ్య, పిఎన్ఎమ్ జిల్లా నాయకులు భూషణ్, ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి విప్లవ కుమార్, మహిళా సంఘం జిల్లా నాయకురాలు ఎస్ మౌనిక, జిఎంపిఎస్ నాయకులు బర్ల మల్లేష్, ప్రజా సంఘాల నాయకులు ఉడతల జంగయ్య, లాజర్, శ్రీరాములు, జంగయ్య, ఆంజనేయులు, కుమార్ ,భాస్కర్, గోపాల్, శ్రీశైలం, పి సత్యం, అంగన్వాడి అండాలు, భారతమ్మ, మిషన్ భగీరథ యాదయ్య, వెంకటేష్ ,రవి, క్రీడా రాములు, కృష్ణ మధ్యాహ్న భోజనం నరేందర్, పద్మ, ఆశ శోభ, బాలమణి, బీసీ డబ్ల్యూ బాల్ రాజ్, శ్రీరాములు గ్రామపంచాయతీ బోడ కృష్ణ, రాము, కార్మికులు , తదితరులు పాల్గొన్నారు.

# యువజన కాంగ్రెస్ కార్యవర్గ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన నల్గొండ జిల్లా ఇంచార్జ్



మన సాక్షి గొంతుక ప్రతినిధి లింగారెడ్డి నక్కల నాగార్జున సాగర్ నియోజకవర్గం నాగార్జున సాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మాల్ రెడ్డి భానుచందర్ రెడ్డి ఆధ్వర్యంలో యువజన కాంగ్రెస్ కార్యవర్గ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన యువజన కాంగ్రెస్ నల్లగొండ జిల్లా ఇంచార్జి పొన్నం తరుణ్ గౌడ్, మరియు నల్లగొండ జిల్లా అధ్యక్షులు మేకల ప్రమోద్ రెడ్డి తో నాగార్జునసాగర్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మల్ రెడ్డి భానుచందర్ రెడ్డి గారు మరియు కాంగ్రెస్ పార్టీ త్రిపురారం మండల అధ్యక్షులు గుండేబోయినవేణు గౌడ్ త్రిపురారం మండల యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మహేష్ యాదవ్ ప్రజా ప్రతినిధులు అతితరుల పాల్గొన్నారు

# మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు మాతృమూర్తికి నివాళులు అర్పించిన: ఎంపీ రవిచంద్ర..



మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ హైదరాబాద్ మాతృమూర్తిని కోల్పోయిన మాజీ ఎమ్మెల్యే, ప్రభుత్వ మాజీ విప్ రేగా కాంతారావును తెలంగాణ తొలి ముఖ్యమంత్రి,బీఆర్ఎస్ అధ్యక్షులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రలు పరామర్శించారు.కాంతారావు తల్లి లక్ష్మీనర్సమ్మ బుధవారం తెల్లవారుజామున మృతి చెందారు.సమాచారం తెలిసిన వెంటనే ఎంపీ రవిచంద్ర హైదరాబాద్ నుంచి హుటాహుటిన బయలుదేరి కాంతారావు స్వగ్రామం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం చేరుకుని ఆయన్ను పరామర్శించారు.అలాగే, ఎంపీ రవిచంద్ర బీఆర్ఎస్ అధ్యక్షులు కేసీఆర్ కు ఫోన్ చేసి కాంతారావుతో మాట్లాడించారు,లక్ష్మీనర్సమ్మ మృతి పట్ల కేసీఆర్ తీవ్ర విచారం వ్యక్తంచేశారు, సంతాపం వెలిబుచ్చారు.మనోస్థైర్యంతో ఉండాలని కాంతారావును కేసీఆర్ ఓదార్చారు,ఆయనతో పాటు కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆమె పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కేసీఆర్, రవిచంద్రలు ఆకాంక్షించారు.

# రైతుల పంటలకు తక్షణం యూరియా సరఫరా చేయాలి..



మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ హైదరాబాద్ విత్తనాలు వేసి నెలరోజులు గడుస్తున్నా పంటలకు అవసరమైన యూరియా ఇప్పటికీ అందకపోవడంతో రైతులు తీవ్ర సమస్యలను ఎదుర్కొంటున్నారని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ సోమిడి శ్రీనివాస్ ఆందోళన వ్యక్తం చేశారు. ఊకల్ గ్రామంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వద్ద యూరియా కోసం బారులు తీరిన రైతుల సమస్యలను పరిశీలించిన శ్రీనివాస్, కేంద్ర ప్రభుత్వం యూరియా కొరత సృష్టించడం వల్లే ఈ దుస్థితి ఏర్పడిందని విమర్శించారు. సరైన సమయంలో ఎరువు అందకపోతే పంట దిగుబడులు తగ్గి రైతులకు భారీ ఆర్థిక నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని ఆయన తెలిపారు. రైతులను నష్టాల గుంతలోకి నెట్టే విధంగా కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తోందని ఆరోపించిన శ్రీనివాస్, యూరియా అందించడంలో తటస్థత వహిస్తే రైతులు వ్యవసాయం మానాల్సిన పరిస్థితి వస్తుందన్నారు. ఈ పరిస్థితిని తక్షణమే సరిచేయాలని డిమాండ్ చేస్తూ, రైతులకు అవసరమైన యూరియాను వెంటనే సరఫరా చేయాలని కేంద్రాన్ని కోరారు. ఇది తీరనట్లయితే రాష్ట్ర వ్యాప్తంగా రైతులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళనలు చేపట్టే పరిస్థితి ఏర్పడుతుందన్నారు. కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కూడా ఆయన కోరారు.


RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# శబరిమలకు మహా పాదయాత్ర
## అక్టోబర్ 19న ప్రారంభం



శంషాబాద్, జూలై 9 (మన సాక్షి గొంతుక):శ్రీ పరశురామ క్షేత్ర శబరిమల మహాపాదయాత్ర ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈ సంవత్సరం కూడా అయ్యప్ప భక్తుల మహాపాదయాత్ర వైభవంగా ప్రారంభంకానుంది.
భక్తిశ్రద్ధలతో శబరిమల అయ్యప్ప స్వామి దర్శనార్థం జరిగే ఈ పాదయాత్ర అక్టోబర్ 19, 2025 న ప్రారంభమవుతుంది.ఈ యాత్ర కనకమామిడి అయ్యప్ప దేవస్థానం, శంషాబాద్ అయ్యప్ప దేవస్థానం, మంచిరేవుల కొత్తూరు అయ్యప్ప దేవస్థానం, షాద్ నగర్ మీదుగా సాగనుంది. చిన్నా%-%పెద్దా అన్నివయస్సుల భక్తులు ఈ యాత్రలో పాల్గొనవచ్చు. పాదయాత్రలో భక్తులు కాలినడకన శబరిమల అయ్యప్ప ఆలయ దర్శనానికి బయలుదేరతారు.శ్రీ పరశురామ క్షేత్ర ట్రస్ట్ ప్రతినిధులు మాట్లాడుతూ, “ఈ యాత్ర భక్తులకు ఆధ్యాత్మికానుభూతిని కలిగిస్తుందని, సామూహిక భక్తి శక్తిని పెంపొందించే విధంగా నిర్వహించబడుతుందని” తెలిపారు.ఈ సందర్భంగా అయ్యప్ప భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ పవిత్ర పాదయాత్రను విజయవంతం చేయాలని ట్రస్ట్ సభ్యులు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో వీరేందర్ రెడ్డి, రవీందర్ రెడ్డి, మహేందర్, రఘునందన్ రెడ్డి, శివకుమార్, గణేష్, సాయి, నవీన్ తదితరులు పాల్గొన్నారు.



# ఎన్ పి ఆర్ ది ఇండియా సంగారెడ్డి జిల్లా
## నూతన కమిటీ ఏర్పాటు...




ఖిల్లా ఘనపూర్ మండల్ జులై 09(మన సాక్షి గొంతుక ):ఎన్ పి ఆర్ ది ఇండియా సంగారెడ్డి జిల్లా నూతన కమిటీ బుధవారం ఉదయం సంగారెడ్డి రాజీవ్ పార్క్ సమీపంలో ని సిటీ ఆడిటరియం లో ఏర్పాటు చెయ్యబడింది.ఈ కార్యక్రమం లో ముఖ్య అతిధులు గా ఎన్ పి ఆర్ది ఇండియా జాతీయ అధ్యక్షుడు తుడుం రాజేందర్ రాష్ట్ర అధ్యక్షుడు దై నం పల్లి మల్లికార్జున్ ప్రత్యేక ఆహ్వానితులు స్థానిక సంస్థ ల్లో వికలాంగులప్రతి నిధ్య సాధన కమిటీ చైర్మన్ షఫీ అహ్మద్ ఖాన్ హాజరయ్యారు.వీరి సమక్షంలో సంగారెడ్డి జిల్లా నూతన కమిటీ ని ప్రకటించారు నియామకపత్రాలను జాతీయ అధ్యక్షుడు తుడుం రాజేందర్ అందజేశారు నూతన కార్యవర్గంజిల్లా అధ్యక్షుడు -మహేశ్వర్ జిల్లా ఉపాధ్యక్షుడు వెంకటేష్ ప్రధాన కార్యదర్శి -అంది పురం మహేష్ జాయింట్ సెక్రటరీ శివరాజ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ డేవిడ్ అధ్యక్షురాలు ప్రవీణ సంగారెడ్డి పట్టణ అధ్యక్షుడు నవీన్ ప్రసాద్




# చార్టర్డ్ అకౌంటెంట్ పరీక్ష పాసైన తాటిపల్లి యువకుడు



మన సాక్షి గొంతుక / మల్యాల జగిత్యాల జిల్లా మల్యాల మండలం తాటిపల్లి గ్రామానికి చెందిన ఏనుగుల మనోజ్ మల్లేష్ చార్టర్డ్ అకౌంటెంట్ ఫైనల్ ఎగ్జామ్ లో పాస్ అయ్యాడు. మనోజ్ తల్లిదండ్రులు మల్లేష్ , గంగ లక్ష్మి ఈ విషయాన్ని విని చాలా సంతోషం వ్యక్తంచేశారు.మనోజ్ తండ్రి ఏనుగుల మల్లేష్ జీవనోపాధి కోసం దుబాయ్ లో పని చేస్తున్నాడు. తమ కొడుకు ఎంతో కష్టపడి ఈ పరీక్షలు పాస్ అయ్యాడు అని తెలిపారు మరియు గ్రామంలో చార్టర్డ్ అకౌంటెంట్ ఎగ్జామ్ పాస్ అయినా మొట్ట మొదటి వ్యక్తి అని చాలా సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా తాటిపల్లి గ్రామస్తులు కూడా సంతోషం వ్యక్తం చేస్తూ గ్రామ యువత మనోజ్ ని ఆదర్శంగా తీసుకుని కష్టపడి చదువుకొని మన గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని మనోజ్ కి అభినందనలు తెలియజేశారు.

# శ్రీ వశిష్ఠ పాఠశాల లో గోరింటాకు పండగ




మన సాక్షి గొంతుక/మల్యాల ప్రతినిధి నేరెళ్ళ శ్రీనివాస్ మల్యాలలో శ్రీ వశిష్ట స్కూల్ లో గోరింటాకు ప్రత్యేకత గురించి ఉపాధ్యాయులు పిల్లందరికి వివరించి చెప్పడం జరిగింది గోరింటాకు పెట్టు కోవడం వలన కలిగే లాభాలు మరియు ఆకు యొక్క విశిష్టత ఆషాడం లో నే ఎందుకు పెట్టు కుంటారో వివరించారు.ఈ కార్యక్రమం లో పాఠశాల కరస్పాండెంట్ ముదాం తిరుపతి మరియు ఉపాధ్యాయులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# శ్రీ బుగులు వెంకన్నకు ఘనంగా పూజలు

స్టేషన్ ఘన్‌పూర్/ చిల్పూరు, జూలై 09, (మనసాక్షి గొంతుక): చిల్పూరుగుట్ట శ్రీ బుగులు వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో స్వామి వారికి బుదవారం ఘనంగా పూజలు నిర్వహించారు. వేద మంత్రోచ్చరణలతో అర్చకులు వైభవంగా నిర్వహించారు. హైదరాబాదు నుండి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరందాతల సహకారంతో అన్నదాన ప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టారు. ఈకార్యక్రమంలో దేవస్థాన చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు, ఈవో లక్ష్మీ ప్రసన్న, ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు, సిబ్బంది, అర్చకులు బి రవీందర్ శర్మ, సౌమిత్రి రంగాచార్యులు, కృష్ణమాచార్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇల్లు నిర్మాణానికి భూమి పూజ



(మనసాక్షి గొంతుక): బచ్చన్నపేట మండలం ప్రతి పేదవారికి ఇల్లు ఉండాలని కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పథకంలో భాగంగా జనగామ డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి ఆదేశానుసారం బచ్చన్నపేట మండలంలోని గోపాల్ నగర్ గ్రామంలో మొదటి ఇందిరమ్మ ఇల్లు నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమానికి గ్రామ శాఖ అధ్యక్షుడు గణపురం నాగేష్ కార్యదర్శి కవిత కొబ్బరికాయలు కొట్టి భూమి పూజ కార్యక్రమాన్ని ప్రారంభించారు.



ఈ సందర్భంగా గ్రామ శాఖ అధ్యక్షుడు గణపురం నాగేష్ మాట్లాడుతూ గత టిఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాలలో గోపాల్ నగర్ గ్రామంలో ఒక్కరి కూడా ఇల్లు ఇచ్చిన చరిత్ర లేదని, ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వంలో నిరుపేదల కష్టాలను చూసి ఇండ్లు మంజూరు చేయడం జరిగిందని నేడు మళ్ళీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వచ్చిన తర్వాతనే నిరుపేదలకు ఇండ్లు మంజూరు చేసి వారి సొంత ఇంటికాలను నెరవేర్చడం జరిగిందని తెలియజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అనేక సంక్షేమ పథకాలు అమలు చేసి ప్రతి పేదవారికి నేరుగా అందే విధంగా కృషి చేస్తుందని రానున్న రోజుల్లో అనేక సంక్షేమ పథకాలు పేద ప్రజలకు నేరుగా అందిస్తుందని అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ అధ్యక్షుడు వద్దిఎల్లయ్య ,ఇందిరమ్మ కమిటీ ఉపాధ్యక్షుడు పర్వతం యాదగిరి, సభ్యులు పిట్టల రాములు ,పులగం భూషణం, సోలా బాలరాజు ,గ్రామ ఉపాధ్యక్షుడు నీల జంపయ్య, గోపాల్ నగర్ యూత్ అధ్యక్షుడు నీల నవీన్ ,కొడవ టూర్ డైరెక్టర్ వల్లాల సత్యనారాయణ, గంగారబోయిన మహేందర్, చింతల కరుణాకర్ ,గంగారబోయిన ఐలయ్య, బొమ్మ జనార్ధన్ ,పస్తం పోచయ్య ,మామిడాల నరసింహులు తదితరులు పాల్గొన్నారు



# పలువురిని పరామర్శించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



మన సాక్షి గొంతుక/మల్యాల ప్రతినిధి నేరెళ్ళ శ్రీనివాస్ మల్యాల మండల కేంద్రానికి చెందిన జడ గణేష్ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించిన విషయం తెలుసుకొన్న చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ఐదువేల రూపాయల ఆర్థిక సాయం అందించారు. ఈ ప్రమాదంలో మరణించిన మరొక వ్యక్తి దయ్యాల రాజ్ కుమార్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. మండల కేంద్రానికి చెందిన విరబత్తిని కమలమ్మ అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకొని ఆమెను పరామర్శించడం జరిగింది.ముత్యంపేట గ్రామానికి చెందిన కందరి రమణ రెడ్డి ఇటీవల పాముకాటుకు గురైన విషయం తెలుసుకొని అతనిని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు ఆనంద రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్ మల్లేశ్వరి, దారం ఆదిరెడ్డి, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ముత్యం శంకర్ గౌడ్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శనిగారపు తిరుపతి, మేక లక్ష్మణ్ , కంచర్ల లక్ష్మణ చారి, సొంత ప్రకాష్ రెడ్డి, నక్క అనిల్, ఎండి ఇమామ్, జాఫర్ , వీర బత్తిని ప్రతాప్ , వంశీ, కటకం వినయ్ ,బాబు, దూడం రామాంజనేయులు, బట్టు విజయ్, మల్లేశం, కొక్కుల నాగభూషణం, గంగారెడ్డి, నాగులపేట సంజీవ్, రామగిరి మురళి, నర సింహరెడ్డి రాజిరెడ్డి, జలంధర్, కిసాన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెకు టీడబ్ల్యూజేఎఫ్ మద్దతు




మన సాక్షి గొంతుక/జనగాం జిల్లా జనగాం జిల్లా కమిటీ అధ్యక్షుడు నీల నరేష్ బాబు అధ్యక్షతన ర్యాలీకి మద్దతుజనగాం దేశవ్యాప్తంగా ఆల్ ట్రేడ్ యూనియన్స్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన సార్వత్రిక సమ్మెకు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) జనగాం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సంఘీభావం తెలిపారు. జిల్లా కమిటీ అధ్యక్షులు నీల నరేష్ బాబు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు వల్లాల జగన్ పాల్గొన్నారు ఫెడరేషన్ నాయకులు జనగాం రైల్వే స్టేషన్ నుంచి మున్సిపల్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు వల్లాల జగన్ జనగాం జిల్లా అధ్యక్షుడు నీల నరేష్ బాబు మాట్లాడుతూ కార్మిక వ్యతిరేక విధానాలను కేంద్ర ప్రభుత్వం విడనాడాలని కోరారు. 30కి పైగా కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్ల ను మనపైన బలవంతంగా అమలు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్ర పన్నింది అని ధ్వజమెత్తారు .జర్నలిస్టుల హక్కులను కాలరాసేచట్టాలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి కూచన సుప్రీం, ఉపాధ్యక్షులు చింతల మధు కృష్ణ, జానకి రాము, బచ్చన్నపేట మండలం అధ్యక్షుడు జంగిలి సాయిబాబా, నరేష్ రంజిత్ గోవర్ధన్ , గోవర్ధనాచారి తదితరులు పాల్గొన్నారు.